### క్రికెట్ ప్రయోజనాలకే దెబ్బ

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) చాలాకాలంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ లు జరగడంలేదు. ఇరు జట్లు ఏదైనా ఐసీసీ టోర్నమెంట్ లో, ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే టోర్నమెంట్లలో మాత్రమే పరస్పరం తలపడుతున్నాయి. అది కూడా పాకిస్థాన్ జట్టు ఐసీసీ టోర్నీలు ఆడేందుకు భారత్ లో అడుగుపెడుతున్నప్పటికీ, పాకిస్థాన్ లో పర్యటించేందుకు భారత్ ససేమిరా అంటోంది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

### విజేత ఎవరో చెప్పిన ఆసీస్ మాజీ స్పిన్నర్

అక్టోబర్16,(నిజం చెపుతాం) కివీస్‌తో జరగనున్న మూడు టెస్ట్ మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధిస్తుందని ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బెంగళూరు వేదికగా ఈరోజు భారత్ %-% న్యూజిలాండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

సూర్యాపేట | గురువారం | 17-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 256 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లిన ఐఏఎస్‌ల స్థానంలో ఇంఛార్జ్‌ల నియామకం....

- డీవోపీటీ ఆదేశాలతో రిలీవ్ అయిన ఆమ్రపాలి, రొనాల్డ్ రాస్, కరుణ, వాణీప్రసాద్
- ఆమ్రపాలి స్థానంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి నియామకం
- పలువురు ఇంఛార్జ్‌లను నియమిస్తూ సీఎస్ జీవో జారీ

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అధికారుల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంఛార్జులను నియమించింది. ఇటీవల డీవోపీటీ తెలంగాణ కేడర్‌లో కొనసాగుతున్న ఐఏఎస్‌లను ఏపీకి, ఏపీలో కొనసాగుతున్న అధికారులను తెలంగాణకు వెళ్లాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్ అయ్యారు. వారి స్థానంలో ఇంఛార్జులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.టూరిజం శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టీకే శ్రీదేవి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్వీ కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిష్టినాకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# దీపావళి కంటే ముందే.... రైతు రుణ మాఫీ పూర్తి చేస్తాం

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా సంవత్సరానికి రూ.15 ఇస్తామని పేర్కొంది.వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో రైతులు తమకు రూ.2 లక్షలు రుణ మాఫీ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రుణ మాఫీకి చర్యలు చేపట్టింది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి ఆగస్ట్ 15 లోపు రుణ మాఫీ చేస్తామని తేల్చి చెప్పారు.తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల లోపు రుణ మాఫీ చేయాలంటే రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. మూడు దశల్లో మాఫీ చేస్తామని ప్రకటించారు. మొదటగా లక్షలోపు ఉన్న రుణాలు మాఫీ చేశారు. రెండో దశలో రూ.1.50 లక్షలలోపు రుణం మాఫీ చేశారు. చివరిగా రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేశారు. అయితే అందరికి రుణ మాఫీ చేయలేదు. రుణ మాఫీకి కేవలం రూ.18 వేల కోట్లకు పైగా మాత్రమే ఇచ్చారు. దీంతో చాలా మంది అన్నదాతలు రుణ మాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు.బ్యాంకులు, అధికారులు చుట్టు తిరిగి అలిసిపోయారు. ఇక ఎమ్మెల్యేలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రశ్నిస్తున్నారు. ప్రతి పక్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. బీఆర్ఎస్ చలో ప్రజా భవన్ కు పిలుపునివ్వగా.. బీజేపీ రైతు హామీల సాధన దీక్షను చేసింది. దీంతో ప్రభుత్వం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా రుణ మాఫీ, రైతు భరోసాపై వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందించారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు.దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే దసరా వరకు రుణ మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ సాధ్యం కాలేదు. ఇప్పుడైనా రుణ మాఫీ చేస్తారా లేదా అని అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. అలాగే త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని తుమ్మల ప్రకటించారు.



## హైడ్రాపై పురపాలక శాఖ కీలక ఉత్తర్వులు

- ప్రభుత్వ ఉత్తర్వులతో హైడ్రా మరింత బలపడిందన్న కమిషనర్

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్‌ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రంగనాథ్ మాట్లాడుతూ... నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి ఇకపై హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందన్నారు.జీహెచ్‌ఎంసీ చట్టసవరణతో హైడ్రాకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు ఇస్తుందని వెల్లడించారు. కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీల్లో పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందన్నారు.

## అప్పులు, ఖర్చుల లెక్కలపై ప్రకటన.. విడుదల చేసిన డిప్యూటీ సీఎం కార్యాలయం

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) తమ ప్రభుత్వం వచ్చిన ఈ పది నెలల కాలంలో రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలను చెల్లించామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఇదే కాలంలో రూ.49 వేల కోట్ల రుణాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉపముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబర్ 15 వరకు అప్పులు, ఆదాయం, ఖర్చుల వివరాలను అందులో పేర్కొంది. అక్టోబర్ 15 వరకు ప్రభుత్వం తీసుకున్న రుణాల మొత్తం రూ.49,618 కోట్లుగా ఉందని తెలిపింది. పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. వివిధ పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొంది.రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ప్రశ్నించారు. దీనికి భట్టివిక్రమార్క తన కార్యాలయం ద్వారా పైవిధంగా సమాధానం ఇచ్చారు.



## తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన..

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో తెలంగాణలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.బుధవారం సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వివరించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ లో గత మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం, మంగళవారం, బుధవారం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.మంగళవారం ఉదయం మాదాపూర్, హైటెక్ సిటీ, బోరబండ, మోతినగర్, ఎర్రగడ్డ, ఎస్సార్ నగర్, అమీర్ పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిలిచింది. జీహెచ్‌ఎంసీ సిబ్బంది రోడ్డుపై నీటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు. బుధవారం హైదరాబాద్ లో వాతావరణం మారింది. తెల్లవారుజాము నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. పలు ప్రాంతాల్లో జల్లులు కురిశాయి. కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు కాస్త ఇబ్బంది పడ్డారు.

## ప్రభుత్వం పైన యుద్ధానికి సన్నద్ధం

- రేవంత్ సర్కార్ కు ఊపిరాడనివ్వని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న కేసీఆర్

హైదరాబాద్,అక్టోబర్16,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అయింది. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయింది.ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం హామీ ఇచ్చిన సంక్షేమ పథకాల అమలులోను వైఫల్యం చెందింది.ఈ క్రమంలో ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులు కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసి విమర్శలు గుప్పిస్తున్నారు.కవిత బయటకు వస్తే కేసీఆర్ ప్రజల్లోకి...టాక్అయితే డిసెంబర్ తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టేలా సమరానికి సిద్ధమవుతోంది బీఆర్ఎస్.ఇప్పటికే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ప్రజాక్షేత్రంలోకి వెళ్తారని పెద్ద ఎత్తున చర్చ జరిగింది. దీనికోసం ఆయన వ్యూహ రచన చేస్తున్నారని కూడా అప్పట్లో టాక్ వినిపించింది.ప్రభుత్వం పైన యుద్ధానికి సన్నద్ధంఅయితే కేసీఆర్ ఇప్పటివరకు ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రత్యర్థి పార్టీలపైన పెద్ద ఎత్తున పోరాటం చేసిన దాఖలాలు కనిపించలేదు. అయితే డిసెంబర్ నెలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసింది? ఎన్ని గ్యారెంటీలను అమలు చేసింది? ప్రజలకు ఇచ్చిన ఎన్ని హామీలను నెరవేర్చింది? అనే అంశాలను ప్రధానంగా తీసుకొని ప్రభుత్వంపైన యుద్ధానికి సిద్ధమవుతున్నారని తెలుస్తుంది.గత ఎన్నికల ఓటమి తర్వాత బయటకు రాని కేసీఆర్డిసెంబర్ నెలలో గులాబీ దళపతి కేసీఆర్ రంగంలోకి దిగుతారని ప్రచారం



కూడా పెద్ద ఎత్తున జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత కెసిఆర్ పెద్దగా బయటకు రాలేదు. రాష్ట్రంలో రకరకాలుగా పాలిటిక్స్ నడుస్తున్న ప్రభుత్వ వైఫల్యాలపై కేసీఆర్ ఇప్పటివరకు మాట్లాడలేదు. తెలంగాణ రాష్ట్రంలో భారీ వరదలు ముంచెత్తిన సమయంలో కూడా కేసీఆర్ ప్రజల మధ్యకు వచ్చి తానున్నానని హామీ ఇవ్వలేదు.




## ఏపీ నుంచి రిలీవ్... తెలంగాణ సీఎస్‌కు ఆ ముగ్గురు అధికారులు రిపోర్ట్

- ఏపీ నుంచి రిలీవ్ అయిన సృజన, హరికిరణ్, శివశంకర్
- తెలంగాణ నుంచి వాణీప్రసాద్, కరుణ, రోనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్
- ప్రస్తుత రాష్ట్రాల్లోనే కొనసాగించాలన్న అధికారుల విజ్ఞప్తి... కోర్టులో దక్కని ఊరట

అమరావతి,అక్టోబర్16,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఐఏఎస్‌లు సృజన, హరికిరణ్, శివశంకర్ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి రిపోర్ట్ చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డీవోపీటీ ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వారికి క్యాట్, హైకోర్టులో తీర్పు అనుకూలంగా రాలేదు. దీంతో అధికారులు ఇరు రాష్ట్రాల నుంచి రిలీవ్ అయ్యారు.తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లవలసిన వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి కూడా తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. ఏపీ నుంచి సృజన, హరికిరణ్, శివశంకర్ రిలీవ్ అయ్యారు. వీరు ముగ్గురు తెలంగాణ సీఎస్‌కు ఈరోజు రిపోర్ట్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ.... ఉద్యోగులకు దీపావళి కానుక

న్యూఢీల్లీ,అక్టోబర్16,(నిజం చెపుతాం) ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా డీఏను 3 శాతం పెంచేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. డీఏ పెంపునకు సంబంధించి ఎప్పుడైనా అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని పేర్కొంది. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు డీఏ పెంపుకు ఆమోదం తెలిపారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ నిర్ణయంతో కోటికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది. కేంద్రం సాధారణంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉద్యోగుల డీఏను పెంచుతుంది.పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏను అందిస్తారు. ఈ ఏడాది



మార్చిలో కూడా ఉద్యోగుల డీఏను, పెన్షనర్ల డీఆర్‌ను కేంద్రం 4 శాతం పెంచింది. పెంపుపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత... ఇప్పటి వరకు ఉన్న 50 శాతం డీఏ 53 శాతానికి చేరుకుంటుంది.

## రజక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గాలయ్య మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం అక్టోబర్16,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన రజక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.వారి అకాల మరణానికి చింతిస్తూ వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5,000 ఐదు వేల,రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు,పున్నం యాదగిరి,ఏపూరి గోపాల్,రాచకొండ రమేష్ బాబు,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,ఉప్పల లక్ష్మణ్,లింగంపల్లి జంగయ్య,ఉప్పల నరసింహ,ఉప్పల శ్రీను, ఉప్పల నాగరాజు,అ%శీ%దె నరేష్ యాదవ్,లింగంపల్లి జంగయ్య,శీను,ఉప్పల లింగస్వామి,రజక సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం ,అక్టోబర్16, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పల చిన్న గాలయ్య,అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రముఖ వ్యాపారవేత స్ఫూర్తి విద్య సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ కుమార్ గౌడ్,వారి కుటుంబానికి 5000 ఐదు వేల,రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల సత్తయ్య,బొడ్డు పెల్లి గాలయ్య,ఉప్పల ఆంజనేయులు,రాసాల వెంకటేశం,మాజీ ఎంపీటీసీ ఏపూరి బాలరాజు,ఉప్పల రాజయ్య,ఏపూరి గోపాలు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్,అక్టోబర్ 16(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీలో పోలింగ్ బూత్ నెంబర్ 30,31,34, 35,36,37,38 లలో భారతీయ జనతా పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి,ఉన్న హామీలే అమలు చేయలేక ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేస్తున్నారన్నారు.ఈ కమిటీలతో ఒరిగేది ఏమీ లేదని,గతంలోనే మోసపోయి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రైతుబంధు లేదు, మహిళలకు 2500 లేవు, పెళ్లయిన అమ్మాయిలకు తులం బంగారం ఇవ్వడంలేదు,4000 వేల వృద్ధాప్య పింఛన్లు పెంచలేదు,ఇప్పుడిక స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ కమిటీలతోనే మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు దీన్ని నమ్మవద్దన్నారు. భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నదని, మోడీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీలో అనేకమంది సభ్యులుగా చేరాలని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్,మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి,ఆలే చిరంజీవి,ముత్యాల భూపాల్ రెడ్డి,ఉబ్బు బిక్షపతి,కడారి ఐలయ్య,కానుగు శేఖర్,కంచర్ల వెంకట్ రెడ్డి, గజం ఆనంద్,ఇటికాల దామోదర్ రెడ్డి,బత్తుల రాజశేఖర్,గోశిక నరహరి,బడుగు ధనుంజయ, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో దాతల సహకారంతో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం



చౌటుప్పల్,అక్టోబర్ 16(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం పరిధిలోని ధర్మోజి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ధర్మోజిగూడెం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను బుధవారం మహిళలు మరియు గ్రామ ప్రజలు కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పక్కీరు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలోని త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడమే కాకుండా,పేద ప్రజలకు కొంత ఆర్థిక భారాన్ని తగ్గించడం సంతోషకరమన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామంలో నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు బిజెపి పార్టీ భవిష్యత్తులో అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు గునుగంటి స్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శి పిసాటి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల లింగారెడ్డి,జక్కిలి శ్రీశైలం,వట్టి లింగస్వామి,కొంతం కృష్ణారెడ్డి,పిసాటి నర్సిరెడ్డి,జాల మల్లేష్,పగిళ్ల కిరణ్ కుమార్,గుర్రం రవీందర్,వట్టి పెద్దులు యాదవ్,జాల సాయిబాబా,మెండే లింగస్వామి,కొంతం దిలీప్,మాధవరెడ్డి, కొంతం ఉపేందర్ రెడ్డి,అంబాల రాములు,చెరుకు శ్రీశైలం,పగిళ్ల సత్తిరెడ్డి,కొంతం లక్ష్మారెడ్డి,కృష్ణారెడ్డి పరికిపండ్లశ్రీనివాస్, కన్నెమోని శ్రీనివాస్, ఉదరి యాదయ్య, ఐతరాజు రాజు, శంకరయ్య,దూసర్ల లింగయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా చామట్ల శ్రీనివాస్ నియామకం



చౌటుప్పల్,అక్టోబర్ 16(నిజం చెపుతాం):

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ) చౌటుప్పల్ మండల నూతన అధ్యక్షునిగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామానికి చెందిన చామట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా చమట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి ఆదేశాలు జారీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా తన నియామకానికి సహకరించిన ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.జీవన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ బ్లాక్ ఐఎన్టియుసి అధ్యక్షులు శ్యామకూర రాజయ్య,ఐఎన్టియుసి డివిజన్ అధ్యక్షులు లగోని వెంకటేశం గౌడ్, మల్కాపురం మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.కె బడే సాబ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. చౌటుప్పల్ మండలంలో ఐఎన్టియుసి కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి,పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుక్క కృష్ణ,కడవెరు వెంకటేశం,పంతంగి రమేష్ కంచర్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్ మెంట్స్ బకాయిలు విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత




చౌటుప్పల్,అక్టోబర్ 16(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోపెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్ మెంట్స్ మరియు స్కాలర్షిప్ లు విడుదల చేయాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం

వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలైన మాతృశ్రీ,గాయత్రి, నలంద కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం కలిసి 3వ రోజు కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక గాంధీ పార్కు లో గల మహాత్మాగాంధీ విగ్రహానికి

వినతి పత్రము అందచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని కోరారు.నలంద డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ వి.రాజశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుండి కళాశాల బిల్డింగుల అద్దెలు, కరెంట్ బిల్లులు మరియు అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవు తున్నామన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి విధానానికి వ్యతిరేకంగా పట్టణంలోని అన్ని కళాశాలల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం కలిసి కళాశాలల బంద్ నిర్వహించారు.ప్రభుత్వం ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేసి,కళాశాలలు పున: ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలని కోరారు.ఈ బంద్ లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు,నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## డిగ్రీ, పి.జి మేనేజ్మెంట్ అధ్యాపకుల నిరసన - మూడు సంవత్సరాలుగా పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్



మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం న్యూస్)

డిగ్రీ మరియు పి.జి మేనేజ్మెంట్ కళాశాలల అధ్యాపకులు ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అధ్యాపకులు మాట్లాడుతూ, ఫీజు రీయంబర్స్ మెంట్ లేకపోవడం వల్ల కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, సిబ్బంది వేతనాలు, కరెంట్ బిల్లులు, మున్సిపల్ టాక్సీలు, భవనాల అద్దెలు, యూనివర్సిటి ఫీజులు కూడా చెల్లించలేకపోతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో అధ్యాపకులు నరకయాతన అనుభవిస్తున్నారని వారు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రీయంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే, త్వరలోనే నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. "ప్రభుత్వం ఈ అంశాన్ని దాటవేయడానికి ప్రయత్నిస్తే, ఈ ఉద్యమం మరింత తీవ్రమవుతుంది" అని ఒక అధ్యాపకుడు హెచ్చరిక జారీ చేశారు.నల్లగొండ జిల్లా డిగ్రీ, పి.జి మేనేజ్మెంట్ అధ్యాపకులు

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు సీఎం కార్యాలయానికి బీసీ యువజన సంఘం ఉత్తరాలు - పెండింగ్ బకాయిలపై డిమాండ్



మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం చెపుతాం న్యూస్)

బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్తరాలు పంపిణీచేసిన విషయం ప్రస్తుతం ప్రధానంగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ నేతృత్వంలో ఈ చర్య చేపట్టారు. ఆయన మాట్లాడుతూ, "గత మూడు సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువు కొనసాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ ఫీజు బకాయిలను విడుదల చేయాలని, ఇతర విద్యా కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని" ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఉత్తరాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకోగా, పేద బీసీ విద్యార్థులు విద్యా కోర్సుల పరంగా మరింత శక్తివంతంగా అభివృద్ధి చెందాలని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమైంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలు కూడా ఈ విషయంపై తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి బీసీ విద్యార్థులకు ఈ రీయింబర్స్మెంట్ ద్వారా సహాయపడాలని అశోక్ కోరారు.తిరుమలగిరి అశోక్ వ్యాఖ్యలు: "ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేస్తే విద్యార్థుల చదువులో తగిన మద్దతు అందుతుంది. వేలాది కుటుంబాలు ఈ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి ఉన్నాయి, ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాం," అని అన్నారు.

## నవంబర్ 1న బీబీనగర్ మండల ఎనమిది మహాసభను విజయవంతం చేయాలి




సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 16(నిజం చెపుతాం)

నవంబర్ 1వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలోని షాదిఖానలో నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభలో సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...గత మూడు సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో బీబీనగర్ మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ప్రధానంగా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యమ్నయంగా గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని అన్నారు.ఈ పోరాటాలన్నింటిని ఈ మండల మహాసభల సందర్భంగా సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మండల సమగ్రాభివృద్ధి కోసం, మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం,భూమి,కూలీ,ఉపాధి కోసం,కార్మికులు, రైతులు,యువకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందించడానికి మహాసభలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి,సయ్యద్ ఉమర్,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


## మిర్యాలగూడలో ఎఫ్ సి ఐ హమాలీల సిఐటియు లో చేరిక కార్మికుల హక్కులు మరియు ప్రయోజనాలను వివరించిన జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో ఎఫ్సిఐ హమాలీ కార్మికులు సిఐటియు (సెంట్రల్ ఇండియన్ ట్రేడ్ యూనియన్) లో చేరిన సందర్భంగా కార్మికులతో జరిగిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు లో చేరడం వలన హమాలీలకు కలిగే ప్రయోజనాలను విశదీకరించారు.జూలకంటి రంగారెడ్డి గారు కార్మికులకు ఆర్థిక, సామాజిక భద్రతలు, ఉద్యోగంలో స్థిరత్వం మరియు వారి వేతనాల పెంపు కోసం సంఘం ఎలా పోరాడుతుందో వివరించారు. సిఐటియు అనేది దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, సుస్థిర ఉపాధి, చట్టబద్ధమైన వేతనాలు, పెన్షన్ మరియు ఇతర పింఛన్లు పొందే హక్కుల కోసం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనేక మంది హమాలీ కార్మికులు, సిఐటియు నాయకులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో విద్యార్థికి సహాయం చేసిన బిఎల్ఆర్ బ్రదర్స్ - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతిస్పందన




మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణం లోని గీతామందిర్ కాలనీకి చెందిన ముచ్చర్ల మనీష్ కుమార్, హైదరాబాద్లో ఇంజనీరింగ్ (బీటెక్) నాలుగవ సంవత్సరం చదువుతున్నారు. ఉన్నత విద్య కోసం లాప్ టాప్ అవసరం ఉన్నప్పటికీ, ఆర్థిక సమస్యల కారణంగా లాప్ టాప్ కొనలేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సందర్భంలో, ఆయన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి, బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ మరియు బత్తుల ఈశ్వర గణేష్ కలిసి, మనీష్కు కొత్త లాప్ టాప్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిరాశే...ప్రభుత్వం ఇంకా ఎన్ని రోజులకు కానికరిస్తుంది..



మూడో రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బంద్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 16(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్ నేటికీ మూడు రోజులు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల బంద్ ప్రారంభమై నేటికి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదు బకాయి ఉన్న 2021-22, 2022-23 మరియు 2023-24 గత మూడు సంవత్సరాల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను 100శాతం విడుదల చేసే కళాశాలలో ఆదుకోవాలని లేదంటే అప్పటి వరకు కళాశాలల బంద్ ఇలాగే కొనసాగుతుందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగాశ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, స్టాండ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్ కళాశాలల ప్వారాలకు తాళం వేసి వారి యొక్క నిరసన తెలియజేస్తారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా క్లాక్ టవర్ నందు జరిగిన సమావేశంలో యాజమాన్యాలు అందరూ పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి నారాయణపురం మండలశాఖ అధ్యక్షులుగా చెక్క నర్సింహ్మా



సంస్థాన్ నారాయణపురం ,అక్టోబర్16,(నిజం చెపుతాం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చెక్క నర్సింహ్మ,ను చౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో నారాయణపురం ఇన్టూసీ మండల అధ్యక్షుడిగా ఇన్టూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచందర్,ఇన్టూసి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కె. బడేసాబ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోనారాయణపురం మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,బైకని నరేందర్ యాదవ్,మాజీ వార్డ్ మెంబర్ బోయిని నర్సింహ్మ, మాజీ ఐఎన్టియుసి గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క విజయ్,చింతల లింగస్వామి,అబ్బనగోని వంశీ,చెక్క కిరణ్ కుమార్,నూతి నర్సింహా,ఏనుగు శివ, తదితరులు,పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డుకు ఎంపికైన బండిరాజుల శంకర్



ఆలేరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహార కర్త మరియు ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్ మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు - 2024 కు ఎంపిక చేసినట్లు 'తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్" అధ్యక్షులు డా.ఎం.రాజ్ నారాయణ్ తెలిపారు.ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందిస్తున్న బండిరా జుల శంకర్ ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని అన్నారు.22 అక్టోబర్ 2024,మంగళవారం రోజున హైదరాబాద్ సారస్వత పరిషత్తులో జరుగనున్న మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ప్రముఖ చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరుగుతుందని డా.రాజ్ నారాయణ్ ప్రకటనలో తెలిపారు.

## పి.డి.ఎస్.యు అర్థ శతాబ్దోత్సవు సభను విజయవంతం చేయండి



ఆలేరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

పి.డి.ఎస్.యూ ఏర్పడి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా అక్టోబర్ 18న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక దినేష్ గార్డెన్స్లో జరిగే సన్నాహక సభకు మాజీ, ప్రస్తుత విద్యార్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం నాగరాజు,బేజాడి కుమార్ లు కోరారు.18న జరిగే సభ ప్రచారంలో భాగంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులను కలిసి వారితో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు,కుమార్ లు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో ర్యాగింగ్ భూతానికి వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ 50 ఏళ్లుగా నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందనీ,యాదాద్రి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందనీ50 ఏళ్ళు నిండిన సందర్భంగా ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీ టాగోర్ ఆడిటోరియంలో నిర్వహించే సభ విజయవంతం కోసం 18న ఆలేరులో సన్నాహక సభ నిర్వహిస్తున్నామని దీనికి విద్యార్థి మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.ఉదయ్,ప్రవీణ్,మురళి, కుమార్,శ్రావణి,సంధ్య,రాజు,కిరణ్,మల్లేష్,మాధురి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించము.. ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్

వేములపల్లి అక్టోబర్ 16 (నిజం చెపుతాం న్యూస్)

దామరచర్ల మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు అనుచరులు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు హరిప్రసాద్ పై రాళ్ళ దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు ... ఘటన జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకొని.. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించము వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

## ఈ నెల 21న సిపిఎం పట్టణ రెండవ మహాసభను జయప్రదం చేయండి



ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో అక్టోబర్ 21న వైఎస్ఎన్ గార్డెన్లో జరిగే సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నిరంతరం కార్మికులు పేదల సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పట్టణ మహాసభకు పట్టణ ప్రజలు మద్దతు తెలిపాలని అన్నారు.ఆలేరు పట్టణంలో సిపిఎం పార్టీకి గొప్ప చరిత్ర ఉందని అన్నారు.అనేకమంది అమరుల స్ఫూర్తితో సిపిఎం పార్టీ నిరంతరం పీడిత ప్రజల పక్షాన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిలబడి ఈ ప్రాంతంలో అనేక పోరాట లు నిర్వహించిందని అన్నారు.సిపిఎం నాయకత్వంలో పట్టణం లోని పేదలకు కు ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజలను ఐక్యం చేసిన పోరాటాల ఫలితంగానే ఆలేరు పట్టణంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని అలాగే పట్టణంలో సాగు భూమి కోసం అనేక పోరాటాలు నిర్వహించి అనేక మంది పేద రైతులు దళితులకు సాగు భూమి దక్కే విధంగా ఎన్నో సమయ శీల పాట నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలను ఐక్యపరిచి భవిష్యత్తులో ఉద్యమాలను నిర్మించుకొనుటకు ఈ మహాసభ వేదిక అవుతుందని పట్టణ ప్రజలు ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్,గనగాని మల్లేష్,వడ్డేమాన్ బాలరాజు,వడ్డేమాన్ విప్లవ్,చేన్న రాజేష్,భువనగిరి గణేష్,చెక్క పరశురాములు,ఘనగాని రాజు,ముత్యం రామచందర్,ఎర్ర రాజు,ఎండి.ఖలీల్,ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి శ్రీనివాస్ ను పరామర్శించిన మాజీ మంత్రి మోత్కుపల్లి



రాజాపేట, అక్టోబర్ 16(నిజంచెపుతాం)

కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా. విషయం తెలుసుకున్న మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు బుధవారం వారి స్వగ్రామానికి వెళ్లి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ముకుంద రెడ్డి,మాజీ జెడ్పిటిసి జెల్లా బిక్షపతి గౌడ్,మోత్కుపల్లి ప్రవీణ్, ఎండీ యూసుఫ్,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేత



- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి.ఆర్.టి.యు.టీఎస్ ముందంజ

మోటకొండూరు: అక్టోబరు 16(నిజం చెపుతాం)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి.ఆర్.టి.యు.టీఎస్ ఎప్పుడు ముందుంటుందని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.ఉమా శేఖర్,శ్రీపతి నరేందర్ అన్నారు. బుధవారం రోజు మోటకొండూరు మండల పరిధిలోని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...నూతన ఉపాధ్యాయులు మండలంలో విద్యా అభివృద్ధికి కృషి చేయాలని,పిల్లల భావి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్,రాష్ట్ర అసోసియేట్ మాజీ అధ్యక్షుడు బి.ప్రభాకర్ రెడ్డి,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి నాయకులు విశ్వరూపం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్



సన్మానం చేసిన ఎస్సీ, ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు

రామన్నపేట అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

రామన్నపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్ ని ఎస్సీ, ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు బుధవారం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి, సహాయ కార్యదర్శి నరసింహ, జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశపాక అశోక్, రామన్నపేట సెక్షన్ లీడర్ కొమ్ము సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నూతన సభ్యత్వ కార్యశాల సమావేశం



పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్16, (నిజం చెపుతాం):బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమ కార్యశాల సమావేశం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల కార్యకర్తలందరూ కూడా నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ వరుసగా మూడుసార్లు అధికారం చేపట్టినటువంటి నరేంద్ర మోడీ గారి భారతీయ జనతా పార్టీ సభ్యులుగా ప్రతి ఒక్క బూతులో కనీసం 200 మందిని సభ్యులుగా చేర్పించాలని ప్రతి ఒక్క నాయకుడు కనీసం100 మందిని భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేర్పించాలని ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలందరూ చురుగ్గా పాల్గొనాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర్ నరసింహ గౌడ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడూరు బీరప్ప,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గెలిజాల శీను,మండల నాయకులు బద్దం యాదయ్య గౌడ్, వీరమల్ల జంగయ్య గౌడ్,నర్రి నరసింహ,సుర్వి లింగస్వామి గౌడ్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,చెక్ కేంద్ర ఇన్చార్జీలు సహించర్ల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల సాధన కోసం పోరాడిన శివ





మునుగోడు అక్టోబర్ 16 నిజం న్యూస్:

విద్యార్థి హక్కుల సాధన కోసం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాణి శివ చేసిన కృషి మరువలేనిదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం అకాల మరణం చెందిన శివకు బుధవారం భౌతికానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండే విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై అనేక ఉద్యమాలు నిర్వహించి విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని విద్యార్థి ఉద్యమ నాయకుడు శివ అని కొనియాడారు . మండలంలోని పలు సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేపట్టిన ఉద్యమాలలో శివ కీలక పాత్ర పోషించే వారని గుర్తు చేశారు . ఆయన మృతి విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఆ కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న , సిపిఎం మండల కార్యదర్శి లు మిర్యాల భరత్ , జేరిపోతుల ధనంజయ్య , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , మిర్యాల భరత్ , యాట యాదయ్య , డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి , యాటరాజు , యాట గణేష్ , శ్రీకాంత్ తదితరులు ఉన్నారు...

## ఎర్రావులపాడు లో విద్యుత్ షాక్ తో పరిక గోపయ్య దుర్మరణం

మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం న్యూస్)

ఎర్రావులపాడు గ్రామంలో ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పరిక గోపయ్య (44), తండ్రి సామేలు, వృత్తి కూలి, కులం ఎస్సీ మాల, విద్యుత్ షాక్ కు గురై మరణించాడు. గ్రామంలోని నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో మోటరు పని చేయడం లేదని గోపయ్యను పిలిచి, ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫ్యూజులు వేసేందుకు తీసుకెళ్లాడు. ఈ సమయంలో అపశ్రుతి చోటు చేసుకుని గోపయ్యకు విద్యుత్ షాక్ తగిలింది.ఆ వెంటనే గోపయ్యను మిర్యాలగూడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి గోపయ్య మరణించాడని నిర్ధారించారు. ఈ దుర్ఘటనపై గోపయ్య భార్య రఘునాధ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతునికి భార్య రఘునాధ, ఇద్దరు పిల్లలు సాకేత్ (14), స్వరూప (16) ఉన్నారు.

## కులగణన 18 జీ.వో జారీ:

మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు

బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల అభినందనలు

మిర్యాలగూడ అక్టోబర్ 16 (నిజం న్యూస్)

రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న పూలే అంబేద్కర్ స్టడీ సెంటర్ లో సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మ జ్యోతిబాపూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పిస్తూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు ఒక ముఖ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, కులగణన విధానాన్ని 18 జీ.వో రూపంలో జారీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జాజుల లింగం గౌడ్ తన ప్రసంగంలో కులగణన వల్ల బీసీలకు, ఎస్సీ ఎస్టీలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, "కులగణన ద్వారా ప్రతీ వర్గానికి చెందిన ప్రజల సంఖ్యను, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా అర్థం చేసుకోవచ్చు. ఈ గణనతో ప్రభుత్వానికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు తమకు కేటాయించిన హక్కులను, లభిస్తున్న నిధులను సమీక్షించుకోవడానికి వీలవుతుంది" అని అన్నారు.ఈ కులగణన ద్వారా ప్రతీ వర్గానికి చెందిన ప్రజలకు అవకాశాలు మెరుగవుతాయని, వారి వాస్తవ స్థితిగతులను వెల్లడించడానికి ఇదే సరైన సమయంలో తీసుకున్న చర్య అని జాజుల లింగం గౌడ్ అభిప్రాయపడ్డారు. కుల గణనను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ సంఘాలు కూడా తమ సహకారాన్ని అందించనున్నట్టు తెలిపారు.

# జన సేవా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 16 నిజం చెపుతాం న్యూస్

సమగ్ర కుల గణన వెంటనే చేయాలని జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం, సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్ లో శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వూర రామూర్తి పాల్గొని మాట్లాడారు. సమగ్ర కుల గణన వెంటనే చేయాలని, బీసీ కమిషన్ వెంటనే విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని అన్నారు. బహుజనుల సమస్యలు రోజు రోజు అధికమైపోతున్నాయి ఇవి తగ్గాలంటే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బందు చేయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. %జుఔ% ద్వారా %సాఎ, క్, దీఎ, రాఎ% లలో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుంది, ఈ అన్యాయం జరగకుండా ఉండాలంటే %జుఔ% ను రద్దు చేయాలని అన్నారు.త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి బహుజన మహా సభను లక్ష మందితో ఏర్పాటు చేయబోతున్నామని, ఈ జరగబోయే సభకు బహుజనులు తండోపతండాలుగా కదిలి వచ్చి విజయవంతం చేసి మన చైతన్యాన్ని, మన మేదస్సును ఈ అగ్రవర్ణాలకు తెలియజేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ధరావత్ నాగేందర్ నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, %=జంజూ% జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్,%చీంబఉ% రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిపాల ఎల్లేష్, %దీఎ% విద్యార్థి సంఘం పెన్ పహాడ్ మండల అధ్యక్షులు దుబాని మల్లేష్, నాగరాజ్, సాయి, మహేష్, గోవర్ధన్, రాజు, వీరబాబు, నాగు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


# గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల మాలాదారణ



గరిడేపల్లి అక్టోబర్ 16 నిజం చెపుతాం:

మండల పరిధిలో గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం గడ్డిపల్లి అయ్యప్ప గుడి ఆలయ ప్రధాన అర్చకులు పల్ల శ్రీనివాసరావు( దుబాయ్ శ్రీను తాంత్రిక పూజారి) వివిధ గ్రామాలగడ్డిపల్లి ,మేడవరం, బక్కయ్య గూడెం, చీదెళ్ల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములకు 50 మంది బుధవారం అయ్యప్ప మాల ధారణ గురు స్వామి పల్ల శ్రీనివాసరావు అయ్యప్ప మాల స్వాములకు వేసినారు ఈ సందర్భంగా గురు స్వామి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు నేమ నిష్టలతో 41 రోజు చాలా జాగ్రత్తగా పూజా కార్యక్రమంలో పాల్గొని దీక్ష సమయంలో ఎటువంటి చెడు ఆలోచనలు లేకుండా అయ్యప్ప స్వామి పూజా విధానాన్ని అయ్యప్ప స్వాములకు పలు రకాల పూజా విధానాలను తీర్థ ప్రసాద స్వీకరణ యొక్క గొప్పతనాన్ని వివరించినారు , అయ్యప్ప మాలదరణ స్వాములకు శ్రీ మణికంఠ పూజ స్టోర్స్ నూతనంగా మాల ధరించి స్వాములకు మాలలు దుస్తులు అతి తక్కువ ధరలకు అందించటం జరుగుతుందని వారు తెలిపినారు ఈ కార్యక్రమములో ఆలయ ధర్మకర్త అధ్యక్షులు డాక్టర్ రామినేని వీరయ్య, అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు నూతనంగా మాలాధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు.

# రహదారికి ఇరువైపులా కంప చెట్లు ప్రయాణం జరిగేది ఎట్లా



పెన్ పహాడ్ అక్టోబర్ 16 నిజం చెబుతాం:

రహదారికి ఇరువైపులా కంప చెట్లు అలుముకొని పోవటం వలన ప్రయాణం జరిగేది ఎట్లా అని పలు గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇబ్బందులు పడుతున్నారు వివిధ గ్రామాల ప్రజలు ధర్మాపురం గ్రామ రహదారి నుండి నిత్యం పెన్ పహాడ్ మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతూ ఉంటారు చుట్టూ అలుముకున్న చెట్లు మూలమలుపులలో ఎదురుగా వస్తున్న వాహనాలు కానరాక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని బాటసారులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ధర్మాపురం నుండి పెన్పహాడ్ కు వెళ్లే రహదారికి ఇరువైపులా అలుముకున్న కంపచెట్లను తొలగించాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరడుదాం

నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులులి

పెన్ పహాడ్ అక్టోబర్ 16 నిజం చెపుతాం:



కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా ధరలను అదుపు చేయకుండా ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గం అన్నారు.పెన్ పహాడ్ మండలం దూపాడ్ గ్రామం లో జరిగిన సిపిఎం మండల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు లాభాలు వేయడం భావ్యం కాదన్నారు...ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన కూడ ధరలను నియంత్రించే ఆలోచన నరేంద్ర మోడి చేయడం లేదన్నారు. మోడీకి ప్రజలకంటే కార్పోరేట్ కంపెనీల కు వైపే చూస్తున్నాడన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర సరుకుల ధరలు వ్యతిరేకంగా 17 అక్టోబర్ నుంచి ఈ నెల 28 వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని నెమ్మాది తెలిపారు.పెన్ పహాడ్ మండలం లోని లింగాల గ్రామం లో జరుగు సిపిఎం ఎనిమిదవ మండల మహా సభ ఈ నెల 26 వ తేదీన జరుగుతుందని మహా సభల జయప్రదానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని నెమ్మాది కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, ఇరుగు రమేష్, కొండ మీద రాములు, శ్రీకాంత్, మాతంగి వేంకన్న, సుమీల పాల్గొన్నారు..

# కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏడు వందల మంది అయ్యప్ప మాల ధారణ ధరించారు





కోదాడ, అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని హుజుర్నగర్ రోడ్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు బుధవారం 700 పైన అయ్యప్ప స్వాములు మాల ధారణ ధరించారు. ఉదయం నాలుగు గంటల నుండి అయ్యప్ప స్వామి దేవాలయం సందడిగా మారింది. ఆలయ పూజారి వివేక్ స్వామి అయ్యప్ప స్వామి వారికి అభిషేకములు నిర్వహించి, స్వామివారికి మాల సమర్పించి తదానంతరం అయ్యప్ప మాలధారణలకు వేయడం జరిగింది. కోదాడ నియోజకవర్గంలో నేషనల్ హైవే 167 సమీపంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చాలా పేరుగాంచినది. ప్రతి సంవత్సరం అన్నదాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలోనీ శివాలయంలో జ్యోతిర్లింగాలు గలవు. కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ కోరిన కోరికలను తీర్చుకుంటారు. ఈరోజు బుధవారం అయ్యప్ప స్వామి వారిని పల్లకి సేవలో డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. వందలాదిమంది అయ్యప్ప భక్తులచే దేవాలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో చల్లా రామ్మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18 న జరిగే హైదరాబాద్ లో 67వ కల్లుగీత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి.

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డిఅంజిబాబు.

గరిడేపల్లి అక్టోబర్ 16 నిజం చెప్పుతాం:

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 ఏళ్ల ప్రయాణంలో సాధించిన విజయాలను తెలంగాణ రాష్ట్రంలోని ఈ పది సంవత్సరాలు కాలంలో సంఘం చేసిన కార్యక్రమాలను యాది చేరుకొని భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు ఈనెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారునీ బుధవారం గరిడేపల్లి మండలం అబిరెడ్డిగూడెం గ్రామంలో తాటి వనంలో కరపత్రం ఆవిష్కరణ చేస్తున్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు వారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 1957 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం గార్లలో ఆవిర్భవించింది. దొరలు, భూస్వాములను ఎదిరించి హర్రాజ్ మామూలు రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేసుకున్నాం. చెట్టుపై హక్కు నౌకరు నామ రద్దు ఎక్స్ గ్రేషియా పెన్షన్ తదితర హక్కులు పోరాడి సాధించుకున్నాం ఎందరో అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మిక సంఘం మొక్కవోని దీక్షతో పనిచేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గీత కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాల్లో ప్రభుత్వానికి తెలియజేశాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ నోముల వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు ఆకుల రమేష్ కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మండల సైదులు బొల్లెపల్లి శ్రీనివాస్ గీత కార్మిక సంఘం నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం



గరిడేపల్లి అక్టోబర్ 16 నిజం చెబుతాం:

గరిడేపల్లి మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రాలలో విడుదల చేయడం జరిగింది.అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళు ్లగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నది ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా, పిట్ట శ్రీను, ముస్తపా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా ఆపరేటర్లు సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్



కోదాడ, అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

కోదాడ మీ సేవా ఆపరేటర్లు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన ప్రవీణ్ మీ సేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ ఎన్నికయ్యారు. బుధవారం హైదారాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ప్రవీణ్ గత 12 సంవత్సరాలుగా కోదాడ లో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మీసేవ ఆపరేటర్లు సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్ ఎన్నిక కావడం పట్ల సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు మీ సేవ ఆపరేటర్లు తమ హర్షం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

మోతే మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పెరుగు ఎంకన్న యాదవ్ కుమారుడు వివాహ మహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ సర్పంచ్ పెరుగు ఉపేందర్, టిఆర్ఎస్ నాయకులు కండక్టర్ వెంకన్న, బొజ్య, కొర్ర నరేష్, బిక్షం, పెలుగు లింగయ్య, నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఎక్సైంజ్ స్టేషన్ నందు వాహనాల బహిరంగ వేలం పాట



కోదాడ, అక్టోబర్ 16 (నిజం చెపుతాం)

కోదాడ అక్టోబర్18 శుక్రవారం న వాహనాల వేలంపాట నిర్వహించనునట్లు కోదాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శంకర్ బుధవారం తెలిపారు. కోదాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నాటు సారాయి కేసుల్లో పట్టుబడి, సీజ్ చేసిన (04) వాహనాలకు అక్టోబర్18 కోదాడ ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు అదే రోజు ఉదయం 9 గంటలకు స్టేషన్ నందు ముందుగా ధరావతు చెల్లించాలి అన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు.



అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు.

– పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు.

పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొనాలి.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

ఉత్సాహవంతులైన వారికి పోలీస్ ప్రతిభ తెలిపే లఘు చిత్రాలు, ఫోటోలపై పోటీ.

. సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ , ఎస్పి సూర్యాపేట జిల్లా.


సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 16 నిజం చెపుతాం న్యూస్

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నాము అని జిల్లా ఎస్పి ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. యువత, విద్యార్థులు బాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలి అన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగం పై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తాం, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తాము, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు, అమరు పోలిసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలి, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తాం, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు. సినిమా తేయేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుంది అని ఎస్పి పేర్కొన్నారు. లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు

పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫొటోలు, ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 27వ తేదీలోగా అందించాలి. వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చు.

పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి అన్నారు.

# రాబోయే టీచర్ ఎంఎల్సి ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



–పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్

పెన్ పహాడ్ అక్టోబర్ 16 నిజం చెప్తాం:

రాబోయే టీచర్ ఎంఎల్సి ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ అన్నారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదును మండలంలోని లింగాల గ్రామంలోని జెడ్పీ పాఠశాల యందు ఆ సంఘం మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు కందుకూరి శివశంకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి సారి మండలానికి విచ్చేసిన జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల పాఠశాల వంగూరి యుగేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ షరీఫ్, గోదేశి దయాకర్, ప్రతాప్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సంద సైదిరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు, చివ్వేంల మండల అధ్యక్షులు షేక్ బషీర్, ప్రధాన కార్యదర్శి పొదిల రవీందర్, సూర్యాపేట మండల శాఖ అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్, కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి అంకులయ్య,మరియు సీనియర్ సభ్యురాలు మాధురి భవాని తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గురుకులాలకు అద్దె బకాయిలు విడుదల చేయాలి..డిప్యూటీ సీఎం ఆదేశం



హుజూర్ నగర్ అక్టోబర్ 16 నిజం చెపుతాం

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ గురుకులాలకు అద్దె బకాయిలు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా గురుకులాల్లో విద్యార్థుల మెస్‌ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని మెస్, కాస్మెటిక్, ట్యూటర్ల ఛార్జీల పెంపుపై సంక్షేమ శాఖలు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గురుకుల సొసైటీల కార్యదర్శులు రోజూ ఒక గురుకులాన్ని సందర్శించాలని, నెలాఖరులోగా ఎన్ని సందర్శించారు.. ఏయే చర్యలు చేపట్టారన్న విషయాలపై నివేదికలు ఇవ్వాలని కోరారు. మంగళవాం మిక్కడ సచివాలయంలో గురుకుల కార్యదర్శులతో భట్టి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రంలో వసతిగృహాలు, గురుకులాల మెస్, కాస్మెటిక్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం. అధికారులు బోధనలో నాణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలి. బోధనపై ఉపాధ్యాయులు, అధ్యాపకులకు నిపుణులతో అవసరమైన సూచనలు, సలహాలు అందించాలి. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం) వినియోగాన్ని పెంచాలి. అద్దె భవనాల యజమానులు ఒప్పందం మేరకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలి. గురుకులాల్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సందర్శించాలని ఇప్పటికే సూచించాం" అని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు బుర్రా వెంకటేశం, సందీప్‌కుమార్ సుల్తానియా, కృష్ణ భాస్కర్, సైదులు, తఫ్సీర్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.లి

## నా భర్త మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి.

గ్రామాల్లో పెద్దమనుషుల పోకడతో ...అమాయకులు బలి

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 16 నిజం చెపుతాం

బుధవారం 16/102024 రోజున తాదూరి అనిత భర్త కృష్ణయ్య, వయసు 33 సంవత్సరాలు, కులం కుమ్మరి, నివాసం: తూర్పు గూడెం గ్రామం, తుంగతుర్తి మండలం ఫిర్యాదు చేసినది, ఏమనగా ఆమె భర్త కృష్ణయ్యకు అదే గ్రామానికి చెందిన కాసరబోయిన రేణుకతో అక్రమ సంబంధం ఉందని గ్రామ పెద్దలైన చిట్యాల రాఘవరెడ్డి, తోట్ల శ్రీనివాస్ మరియు చల్లగుల్ల వెంకన్న, చల్లగుల్ల రాములమ్మ అవిలయ్య, కాసరబోయిన రేణుక తో కావాలని కేసు పెట్టించి మానసికంగా వేధిస్తున్నారని, ఆ వేదన తట్టుకోలేక తేదీ 15 /10/2024 రోజున ఉదయం 6 గంటల సమయంలో ఆమె భర్త అయినా కృష్ణయ్య తండ్రి ఎల్లయ్య, వయసు 36 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం అను అతను వాళ్ళ వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు తాగి ఉండగా వెంటనే సూర్యాపేట కి వెళ్లి ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా నిన్న రాత్రి చనిపోయినాడు అని తెలిపినది . కావున ఆమె భర్త చావు కారణమైన పైన తెలిపిన వ్యక్తులపై చట్టప రమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసినది . ఈ విషయంపై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు పేర్కొన్నారు

## ఏపీలో దీపావళి మహిళలకు ఫ్రీ బస్సు పథకం ఎక్కడ....?



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్16: ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకంపై హామీ ఇచ్చింది ఇప్పటికే పలు సందర్భాల్లో మంత్రులు.. ఎమ్మెల్యేలు దీనిపై మాట్లాడారు..అయితే, మొత్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యే రోజు రానే వచ్చింది.. మహిళలకు ఉచిత బస్సు పథకంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కీలక ప్రకటన చేశారు.దీనిపై సమగ్ర గా ఆలోచించి దీపావళికి ఉచిత సిలిండర్ అమలు చేస్తామని, ఆ మరుసటి రోజు నుంచే మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ అందుబాటులోకి వస్తుందని, ఆయన తెలిపారు.మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటు పడుతున్నారని.. పేదల కోసం రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, మరిన్ని పెన్షన్లు ఇస్తామని చెప్పారని గత ప్రభుత్వం పేర్కొన్న సంగతులు మరిచారా అని ఆయన పేర్కొన్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగన్ మోహన్.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెలు బాగుంటేనే అంతా బాగుంటుందని నమ్మే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారని ఆయన పేర్కొన్నారు. పల్లె నుంచి సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి చంద్రబాబు.. అందుకే ఆయనది మంచి మనసు అన్నారు.. గత ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క నాయకుడైనా వచ్చి.. మీ సమస్యలు అడిగి తెలుసుకున్నాడా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..మేం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.. ఇప్పటికే పెన్షన్ ఇస్తున్నాం.. దీపావళి నుంచి మీకు సిలిండర్లు ఇస్తాం.. ఉచిత బస్సు ప్రయాణం కూడా మొదలు అవుతుందన్నారు.. ప్రతీ 6 నెలలకు ఓసారి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అన్నారు.. దీపావళికి ఉచిత సిలిండర్ అమలు చేస్తామని, ఆ మరుసటి రోజు నుంచే మహిళలకు ఫ్రీ బస్సు అమల్లోకి తెస్తామని వెల్లడించారు.. మహిళల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు పాటు పడుతున్నారు.. పేదల కోసం రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, మరిన్ని పెన్షన్లు ఇస్తామని తెలిపారు.

## నారాయణ కాలేజ్ లో ఫీజుల వేధింపులు

విద్య చట్టం, చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారంగా విద్యార్థులు శారీరక ,మానసిక ఒత్తిడి కి గురిచేస్తున్న సిబ్బంది

స్పందిచని ప్రభుత్వం ప్రభుత్వం

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 16: విద్యా చట్టం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆక్ట్ ప్రకారం సిబ్బంది, యాజమాన్యంపై కేసులు పెట్టాలి...ఫీజు కట్టలేదని విజయవాడ నగరం లోని కానూరు శివ భవానీ బ్రాంచ్ అక్రమ అనుబంధ హాస్టల్ 30 మంది ఇంటర్ విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టింది. విద్యార్థులను మానసికంగా శారీరకంగా హింసకు గురిచేసిన సిబ్బంది యాజమాన్యాల అమానుష వైఖరిని ఖండిస్తునన్మామని వారు పేర్కొన్నారు. ఒకవైపు చదువుల ఒత్తిడి మరోవైపు ఫీజు కట్టకపోవడంతో అవమానం పిల్లల గురించి ఆందోళన చెందుతున్న తల్లితండ్రులు పరిస్థితి వర్ణనాతీతం. ఫీజులు చెల్లించని పక్షంలో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి తల్లిదండ్రులతో మాట్లాడాలి అందుకు విరుద్ధంగా వ్యవహరించడం హేయమైన చర్య అని పలు సంఘాలు పేర్కొంటున్న, వారిపై పోలీస్ శాఖ నగరంలో నిఘా పెట్టకపోవడం దౌర్భాగ్యం అని పిల్లల తల్లి తండ్రులు పేర్కొంటున్నారు. ఇంటర్ బోర్డు రాష్ట్ర కార్యాలయానికి చేరువలో ప్రభుత్వ శాఖల మరియు ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా అనుబంధ హాస్టల్ నిర్వహిస్తూ ఫీజుల బకాయిలు ఉన్నారని విద్యార్థులను మానసికంగా, శారీరకంగా హింసకు గురి చేసిన కళాశాల యాజమాన్యంపై సిబ్బందిపై ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని విచారణ జరిపి విద్యా చట్టం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆక్ట్ ప్రకారం కళాశాల యాజమాన్యంపై కేసులు బాణాయించాలని ఆంధ్రప్రదేశ్ ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మలిరెడ్డి కోటారెడ్డి డిమాండ్ చేశారు.

## ఇంటిపన్నులు 75శాతం కాకినాడ టౌన్ పరిసర ప్రాంతాల్లో పెరిగాయిలి




-ఏపీ అప్పుల కోసం కేంద్రం విధించిన షరతులు రద్దు చేయాలి!!

కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి...?

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 16: ఎపి అప్పులకోసం అనుమతి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులకు లోబడి జీవో 198/2020 ప్రకారం ఆస్తిపన్నును ఏటా 15 శాతం కాంపౌండింగ్ రూపంలో వసూలు చేయడం వలన నాలుగేళ్లుగా 75శాతం ఇంటి పన్నులు పెరిగాయని పౌర సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. సహేతుకంగా లేని ఆస్తి పన్ను సవరణ చట్టం 44/ 2020 రద్దు చేసి అద్దె విలువ ఆధారంగా ఇంటిపన్నుల వసూళ్ళు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం తరపున దూసర్లపూడి డిమాండ్ చేశారు. ఆస్తిపై వచ్చే అద్దెవిలువ ఆదాయం పై పన్ను విధించడం ద్వారా ఆస్తిని అనుభవిస్తున్న రేట్ పేయర్ చెల్లించడం సముచిత మన్నారు. ఆస్తిమారకం జరిగినప్పుడు కొనుగోలు దారుడు నుండి వసూలు చేసినట్టుగా మూలధనపు విలువ మీద ఇంటిపన్ను వసూలు చేయడం సహేతుకం కాదని ఆయన పేర్కొన్నారు. ఏటేటా రిజిస్ట్రార్ రేట్ల ప్రకారం వసూలు చేస్తున్న ఇంటిపన్నులు ప్రజలకు తీవ్ర భారమయ్యాయని ఆయన తెలిపారు. ఇంటి పన్నులో లోబడి వున్న గ్రంథాలయ పన్నును అదనంగా 8శాతం వసూలు చేయడం వలన నాలుగేళ్లుగా 15శాతం పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆస్తిపన్ను పెంపును నియంత్రణ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన దృష్ట్యా అమలు చేయాలని పౌర సంక్షేమసంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు. సచివాలయం పరిధిలో మున్సిపల్ గ్రంథాల యం రీడింగ్ రూం లేని చోట గ్రంథాలయ సెస్ వసూలు చేయడం నిలిపి వేయాలన్నారు.


## అయ్యప్ప దీక్షలకు ఆలయంగా మారిన మామిడాడ మరో శభారిమళ



.నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్ల) అక్టోబర్ 16: పెదపూడి మండలం గొల్లల మామిడాడ బిక్కవోలు రోడ్డు నందు తూర్పు శబరిమలగా విరాజిల్లుతూ భక్తులచే పూజలు అందుకుంటున్న మామిడాడ శ్రీ మణికంఠ స్వామి వారి ఆలయం లో అయ్యప్ప మండల దీక్షలు ప్రారంభమయ్యాయి గొల్లలమామిడాడ పరిసర గ్రామాల నుండి వందలాదిమంది భక్తులు ఆలయానికి విచ్చేసి అయ్యప్ప మండల దీక్షలు స్వీకరిస్తున్నారు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నారాయణ నంబూద్రి స్వాములకు మాలవేసి దీక్షను ఇస్తున్నారు ఈ సందర్భంగా శ్రీ మామిడాడ మణికంఠ స్వామి ఆస్థాన గురుస్వామి డి ఆర్ కే రెడ్డి మాట్లాడుతూ తూర్పు శబరిమల గా భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీ మణికంఠ స్వామి వారి దేవస్థానము నందు అయ్యప్ప మండల దీక్షలలో మాలలు వేయడం జరుగుతుందని అలాగే స్వామివారి ఏకశిలా పడిమెట్లకు పడిపూజలు నిర్వహించడం జరుగుతుందని అలాగే శబరిమల వెళ్ళలేని భక్తులు మామిడాడ మణికంఠ స్వామి ఏకశిలా పడిమెట్లను ఇరుముడితో దర్శించుకుని స్వామివారికి నెయ్యి అభిషేకములు చేయడం జరుగుతుందని దీక్ష తీసుకున్న స్వాములకు ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని డిఆర్ కే రెడ్డి గురుస్వామి తెలిపారు నలుబది యొక్క రోజుల దీక్షాకాలంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేసినట్లు డి ఆర్ కే గురుస్వామి తెలిపారు. ప్రతిరోజు ఆలయంలో గణపతి హోమం స్వామివారికి పంచామృత అభిషేకములు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రతి బుధవారం మహాగణపతి హోమం మహా అభిషేకం పుష్పార్చన సాయంత్రం పడి నిర్వహించడం జరుగుతుందని డి ఆర్ కే గురుస్వామి తెలిపారు ఈరోజు బుధవారం కావడంతో స్వామివారి ఆలయంలో వందల మంది స్వాములకు మాల ధారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి హారతి తీర్థ ప్రసాదములు ఆలయ కమిటీ తరఫున అందజేశారు కార్యక్రమంలో గురుస్వాములు ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, ద్వారంపూడి యువరాజా రెడ్డి గుండా బత్తుల వీరబాబు, భాస్కర్ రెడ్డి మండ రాజారెడ్డి ఆర్ ఏ ఆర్కే చౌదరి, గుండా బత్తుల శ్రీనివాసు డి ఆర్ కే గురు స్వామి తదితర ఆశ్రమ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తి..సేవలకు సంకట స్థితి !





ఏలూరు అక్టోబర్ 16( నిజం పత్రిక ప్రతినిధి ): వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు పేరిట రూ. కోట్లు ఖర్చు చేసి పనులు చేపట్టిన పలు ప్రాధాన్యత భవనాల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పూర్తికాని భవనాల అసంపూర్తి పనులు పూర్తిచేయాలా, లేక వదిలేయాలో తెలియని సంకట పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. మండలం గాలి గూడెం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో, సచివాలయ భవనం పనులు తుది దశకు కేరాయి. నిర్మాణ దశలో ఉన్న సచివాలయ భవనానికి లోపల భాగంలో ఫ్లోరింగ్,టైల్స్, వేయకుండా గుత్తేదారు ముఖం చాట్ చేయడంతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. గుత్తేదారు పనులు పూర్తి చేసి,భవనాన్ని పంచాయతీ అధికారులకు అప్పగిస్తే, అధికారులు నీటి వసతి,విద్యుత్ సౌకర్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తే భవనం గ్రామ ప్రజల సేవలకు అందుబాటులోకి వస్తుంది. గాలాయి గూడెం సచివాలయం భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రస్తుతం సచివాలయ కార్యకలాపాలన్నీ గాలయిగూడెం రైతు సేవ కేంద్రంలోనే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గాలాయి గూడెం సచివాలయం ఇబ్బంది ఆర్.బి.కె లోనే సేవలు అందిస్తున్నారు. పంచాయతీరాజ్ దెందులూరు నియోజకవర్గ అధికారులు చర్యలు తీసుకొని సచివాలయ భవనాన్ని గాలాయి గూడెం ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


## అనంతపురం ఎమ్మెల్యేను కలిసిన జడ్పీ నూతన సీఈవో



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 16 :

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను జిల్లా జడ్పీ నూతన సీఈవో వెంకటసుబ్బయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించారు. అనంతరం నియోజకవర్గాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించినట్లు పేర్కొన్నారు

## అనంతపురం జిల్లా వ్యాప్తంగా 374.4 మి.మీ వర్షపాతం



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 16 :

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 374.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రాణాలిక అధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బెలుగుప్ప 23.6, ఎల్లనూరు 20.6, రాప్తాడు 20.2, నార్పల 19.4, కుందుర్పి 18.2, ఆత్మకూరు 17. 0,తాడిపత్రి 16.8, యాడికి 16.6, అంతపురం ( అర్బన్) 16.2, గుంతకల్ 15.4, కళ్యాణ్ దుర్గం 12.8,బ్రహ్మసముద్రం 12.6,గుత్తి 12.5, అనంతపురం( రూరల్)12.4, రాయదుర్గం 11.4 మి.మీ మేరా వర్షం కురిసింది.

## మద్యం దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జేసీ



పార్వతీపురం, అక్టోబరు 16 (నిజం చెపుతాం ప్రతినిధి) : సీతానగరం మండలం జోగింపేట గ్రామంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక ఆకస్మిక తనిఖీ చేశారు. నూతన మద్యం పాలసీలో భాగంగా బుధవారం నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభమైన సంగతి విదితమే. అందులో భాగంగా జోగింపేట మద్యం దుకాణాన్ని సందర్శించి, జాబితా ప్రకారం అన్ని సరిపోయినది లేనిది ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆమె స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు దుకాణంలో ఉండాల్సినవన్ని తప్పక ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే మద్యాన్ని విక్రయించాలని దుకాణ యాజమాన్యాన్ని ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బోధనేతర సిబ్బంది ఉద్యోగాలకు 54 దరఖాస్తులు



బలిజిపేట ఎంఈఓ -1 సామల సింహాచలం

పార్వతీపురం అక్టోబరు 16(నిజం చెపుతాం ప్రతినిధి) : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధనేతర సిబ్బంది ఉద్యోగ నియామకాలకు (పొరుగు సేవల ప్రాతిపదికన) 54 దరఖాస్తులు అందినట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి -1 సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేజీబీవీలో చౌకీదార్ 1, హెడ్ కుక్ 1, అసిస్టెంట్ కుక్ 1 మొత్తం మూడు పోస్టుల ఖాళీలకు గాను చౌకీదారు పోస్టుకు 13 మంది, అసిస్టెంట్ కుక్ 18, హెడ్ కుక్ పోస్టుకు 23 మంది మొత్తం 54 మంది మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంఈవో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తుల తుది పరిశీలన పూర్తి చేయడం జరిగిందని,తదుపరి సెలక్షన్ ప్రక్రియ నిమిత్తం డీఈవో కార్యాలయానికి అప్లికేషన్లు అందచేయడం జరుగుతుందని ఎంఈవో సామల పేర్కొన్నారు.

## రతన్ టాటా దేశానికి చేసిన సేవలు గుర్తించి...

భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలి

భారత రాష్ట్ర సమితి పార్టీ ( బీ.ఆర్.ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

నిజం న్యూస్ ప్రతినిధి(కాకినాడ జిల్లా)అక్టోబర్ 16: మానవతావాది, ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా భారతదేశం (2019- 20 ) సంవత్సరంలో కరోనాతో పోరాడుతుంటే వందల కోట్ల సహాయం చెయ్యడమే కాకుండా... ఒక వేళా నా దేశం ఏదైనా కష్టాలల్లో ఉంటే 1500కోట్లు కాదు... నా ఆస్తి మొత్తం నా దేశం కోసం ఇస్తా అన్న గొప్ప మానవత్వం చాటుకున్నారని కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఎమ్మెల్సీ ఆశవాహ అభ్యర్థి పిడిశెట్టి రాజు ఈ రోజు శాఖ కోహెడ గ్రంథాలయంలో రతన్ టాటా సంతాప సభ లో మాట్లాడుతూ...టాటా సేవలు దేశం గుర్తించి భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిదంగా వారు పారిశ్రామిక రంగానికి కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. వ్యాపార రంగంలో నిబద్దతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగా ధాత్రుత్వానికి ప్రతీక అని తెలిపారు. గతంలో రతన్ టాటా సేవలకు గాను పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రోడ్డెక్కిన కార్మికులు



- - - ఎనర్జీస్ కాస్టింగ్ ఉద్యోగస్తుల ఆందోళన

- - - అంతా మా ఇష్టం అంటున్నా యాజమాన్యం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 16: విశాఖ స్పెషల్ ఎకనామికల్ జోన్ కి సంబంధించిన జోన్లో సెలర్జిస్ కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో ఉద్యోగులకు ఆరు మాసాల నుండి వేతనలు ఇవ్వక నానా అవస్థలు పడుతున్నారు. అలాగే పనిచేసే ఉద్యోగస్తులకి ఈఎస్ఐ మరియు పిఎఫ్ కట్టని యాజమాన్యం. కార్మికులకు ఆరోగ్యం పాడైన వారికి ఈఎస్ఐ హాస్పిటల్లో ఎంట్రీ లేదని అలాగని బయట చూపించుకుందామంటే జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కంపెనీ గేటు బయట ఆందోళనకు దిగిన సెనర్జీస్ కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంప్లాయిస్. యాజమాన్యం పట్టించుకోలేదని గేటు బయట గందరగోళాన్ని సృష్టిస్తున్న కార్మికులు ఇంత పెద్ద సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు అనారోగ్యం పాలైతే కనీసం హాస్పటల్ వసతి కూడా లేదని చాలా వరకు ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు తెలిపారు. కంపెనీ బయట భారీ ఎత్తున కార్మికులు ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా కంపెనీ బయట ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. కనీసం యూనియన్ లేని సమస్త కానుక మీడియా ద్వారా మాకు మా కుటుంబాలకు న్యాయం జరగాలని కోరుకుంటున్న కార్మికులు..

## ఏపీ ఇసుక 'కుంభకోణం': ఎవరీ వెంకటరెడ్డి..?



ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని ఏసీబీ ఎందుకు కోరుతోంది..?

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 16: విజయవాడ జైల్లో ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న ఏపీ గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణను ఏసీబీ కోర్టు ఈ నెల 18కి వాయిదా వేసింది. రూ. 2,556 కోట్ల కుంభకోణం'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2,566 కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందంటూ కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ అప్పట్లో గనుల శాఖ డైరెక్టర్‌గా పని చేసిన వీజీ వెంకటరెడ్డిని ఈ ఏడాది సెప్టెంబర్ 26న అరెస్టు చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఆయన్ను కోర్టు అనుమతితో మూడు రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకుని ఏసీబీ అధికార బృందం విచారించింది. అక్టోబర్ మొదటి వారంలో జరిగిన విచారణకు ఆయన పూర్తి స్థాయిలో సహకరించలేదని.. ఇసుక కుంభకోణానికి సంబంధించి "కర్త, కర్మ నేను కాదు. నేను కేవలం 'క్రియ'ను మాత్రమే" అని వెంకటరెడ్డి చెప్పారంటూ మీడియాలో కథనాలు వచ్చాయి. కర్త, కర్మ ఎవరని మాత్రం నిందితుడు నేరుగా చెప్పలేదని ఏసీబీ అంటోంది...కానీ తమ వద్దనున్న ఆధారాలు, తాము చేసిన విచారణలో బయటికొచ్చిన కొందరు గత ప్రభుత్వ పెద్దల పేర్లను ప్రస్తావించినప్పుడు వెంకటరెడ్డి స్పందించిన తీరు ఆధారంగా..కేసులు నమోదు ఉన్నతాధికారులతో చర్చించి చేయడానికి సంశిద్ధాంగా ఉన్నారని విశ్వసనీయ సమాచారం. మరికొందరు పేర్లను నిందితులుగా చేర్చాలని ఏసీబీ నిర్ణయించినట్టు ఆ శాఖకు సంబందించిన ఉన్నత అధికారి అగమ్య గోచరంగా తెలిపారు.వాస్తవాలను తెలియ పరచగలం తప్ప, దయచేసి పేర్లు తెలుప లేము గమనించగలరు.

## 28వ డివిజన్ ద్వారకా నగర్ లో సమస్యల తిష్ట



ఏలూరు అక్టోబర్ 16 ( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ లో సమస్యలు తిష్ట వేశాయి.డివిజన్ పరిధిలోని, ద్వారకా నగర్,గణేష్ అపార్ట్మెంట్ ప్రాంతంలోనూ, అంగన్వాడి స్కూల్, డివిజన్ సచివాలయాల కార్యాలయాల ప్రాంతాల్లోనూ ఆశించినంత మేరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు జరగడం లేదని, డ్రైన్ ల నిర్మాణంలో లోపాల కారణంగా మురుగనీరు పారని దుస్థితి నెలకొందని దీంతో దుర్వాసన వస్తోందని, దోమల బెడద తీవ్రంగా ఉందని ఆ ప్రాంత ప్రజలు డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ దృష్టికి తీసుకురాగా సమస్యలను నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం,ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆ ప్రాంత ప్రజలకు కార్పొరేటర్ అరుణ సురేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు వేకువ జామునే పారిశుద్ధ్య కార్మికులను అప్రమత్తం చేసి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు కార్పొరేటర్ తంగిరాల అరుణ, మాజీ ఎంపీటీసీ కందిరాల సురేష్ డివిజన్ లో పలు ప్రాంతాలలో పర్యటించి, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.డివిజన్ లో దెబ్బతిన్న పైపులైన్లను సరిచేసి, తాగునీటి సరఫరా లో తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా, అక్కడక్కడ మురుగు కాలువల్లో ఉన్న పైపులైన్లను పైకి ఏర్పాటు చేసే విధంగా, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) దృష్టికి తీసుకువెళ్లి డివిజన్ లో ప్రజల నుండి వస్తున్న సమస్యలపై సత్వరంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ అరుణ సురేష్ తెలిపారు

## అందులకు బట్టల పంపిణీ



ఏలూరు అక్టోబర్ 16( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరులోని వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టీవ్ వండర్స్ వృద్ధాశ్రమం లో అందులకు బట్టలు పంపిణీ చేసినట్లు వాల్ ఆఫ్ కైండ్ నెస్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఫౌండర్ ఆర్గనైజర్ పొనుగుపాటి వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అందులకు ఫాంట్స్, షర్ట్స్, లేడీస్ కి పంజాబీ డ్రెస్ లు పంపిణీ చేశారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం.




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)16- అక్టోబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు విద్యార్థులందరూ మీ ఇంట్లో ఉండే అమ్మమ్మల దగ్గర నుంచి వారి తరంలో సాంప్రదాయ వంటలను ఎలా తయారుచేసే వాళ్లో తెలుసుకుని, ఆ విధానాన్ని డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందించాలని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని " రైట్ టు ఫుడ్ ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ బెటర్ ఫ్యూచర్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు ప్రొటీన్‌లు కలిగిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండు తెలుగు రాష్ట్రాలలో 70 సంవత్సరాలకు పైబడిన మహిళలను సంప్రదిస్తే.... వారు వివిధ రకాలైన వంటల తయారీ విధానాలను తెలియజేసారని పేర్కొన్నారు. ఈ వంటల తయారీ విధానం ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉందని వెల్లడించారు. ప్రపంచ ఆహార దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, డిబేట్, రిసెపీ రెవెల్యూషన్, పేపర్ ఎక్స్‌పో, పోస్టర్ డిస్‌ప్లే, ఫుడ్ ఫీస్ట్, సెన్స్ ద బెన్స్, యాక్ట్ ఎన్ యాక్ట్, గెట్ ద హింట్స్, ట్రెజర్ హంట్ వంటి పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)16- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు గ్రామ%శీ% లో జరిగిన పల్లె పండుగ కార్యక్రమం లో జి .చంద్ర శేఖర రావు ,కూటమి నాయకులు పాల్గొని రూ. 3.5 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.జూపూడి గ్రామ%శీ% లో రోడ్డు నిర్మాణం కొరకు రూ.2.50 లక్షల అంచనా వ్యాయంతో శంకుస్థాపన చేశారు. పచ్చలతాడిపర్రు గ్రామ%శీ% లో రోడ్ రోడ్డు నిర్మాణం కొరకు రూ.3 లక్షల వ్యాయంతో భూమి పూజ చేశారు. అనంతరం కూటమి శ్రేణులు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. మండలంలో సుమారు రూ 10. లక్షల తో అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు మాదాల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబురావు, బొర్రు రామారావు, ముప్వ వెంకట కృష్ణ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో నండూరు సర్పంచ్ మృతి.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)16- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం నండూరు గ్రామ సర్పంచ్ అక్కి నాగరాజు బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, పార్టీ శ్రేణులు నండూరులోని నాగరాజు గృహానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ నాగరాజు గ్రామంలో వైయస్సార్ పార్టీ బలోపేతం చేశాడని గ్రామాభివృద్ధికి తన వంతుగా చేసిన సేవలు మరువలేనివని అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు.గ్రామ కార్యకర్తలు సంతాపం తెలిపారు.

## కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవ ఆహ్వాన పత్రికలు అందజేత..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)16- అక్టోబర్.

కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవానికి రావాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీకి అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి ఖ్వాజా సయ్యద్ షా అరిఫుల్లా హుస్సైని వారి అనుచరులు పొన్నూరు పట్టణంలోని ముస్లిం పెద్దలకు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ దర్గా ను దర్శించుకుంటే పుణ్యఫలము వస్తుందని వారు ఈ సందర్భంగా వివరించారు.

## అభివృద్ధి ధ్యేయంగా.. 'పల్లె పండుగ'



ఏలూరు అక్టోబర్ 16 ( నిజం పత్రిక ప్రతినిధి): నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూరు శాతం సిమెంటు రోడ్లు నిర్మిస్తామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలో పెదపాడు గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి పల్లె పండగ ద్వారారూ. 4500 కోట్ల రూపాయలు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం అసలైన గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిందన్నారు. పాలకులు పనికిమాలిన వాళ్ళు అయితే రాష్ట్రం, గ్రామాలు ఏ విధంగా సర్వ నాశనం అవుతాయి అనేందుకు గత 5 ఏళ్ళ వైసిపి పాలనే నిదర్శనం అన్నారు పెదపాడు గ్రామంలో రూ.50లక్షల రూపాయలతో అభివృధి పనులు చేపట్టగా, అధ్వాన్నంగా ఉన్న తోటగుడెం పెదపాడు రహదారిని మరో 10లక్షల రూపాయలతో నిర్మిస్తామని, సంక్రాంతి నాటికి ఈ పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రతినిత్యం పనుల పురోగతిని పర్యవేక్షించాలి అన్నారు. గ్రామంలో అధ్వాన్న స్థితిలో తన గేదెలను మేపుతు ఇబ్బంది పడుతున్న పాడి రైతు కొరపాటి తిరుపతికి రూ.2లక్షల 10 వేల రూపాయలతో తిరిగి కట్టే అవసరం లేకుండా పూర్తి సబ్సిడీతో మినీ గోకులాన్ని మంజూరు చేయటం జరిగింది.పెదపాడు మండలంలో మరిన్ని మిని గోకులాలు మంజూరు చేయటంతో పాటు,సీసీ రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు చేపట్టి గ్రామ ప్రజలకు అన్ని విధాల మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి అండగా ఉంటామని, సూపర్ సిక్స్ నీ త్వరలోనే సూపర్ సక్సెస్ గా అమలు చేస్తామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జన సేన నియోజకవర్గ ఇంచార్జి ఘంటసాల వెంకట లక్ష్మి, పెదపాడు మండలం తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆఫ్ లైన్ ద్వారా ఇసుక సరఫరా- - కలెక్టర్ పి.ప్రశాంతి



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 16..నిజం చెపుతాం న్యూస్..

ఇసుకను వినియోగదారులకి ఆఫ్ లైన్ ద్వారా అందజేయడం బుధవారం నుంచి ప్రారంభించటంజరిగిందనితూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ...ఆన్లైన్ కోసం, ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఇసుక సరఫరా విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. రీచ్ ల వద్ద విధులను నిర్వహించే వారికి గుర్తింపు కార్డు జారీ చేసినట్లు, వారినే అనుమతించ వలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఆన్లైన్ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. అదే విధంగా ఆఫ్ లైన్ లో విధులకు హాజరైయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు.రీచ్ వైస్ పోయింట్ పర్సన్ శిక్షణా విషయములో మార్గదర్శకాలు పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఇసుక రవాణా సదుపాయం కోసం ప్రభుత్వపరంగా ఎంప్యానల్ అయన, అదే విధంగా వినియోగదారుని ఇచ్చికాన్ని అనుసరించి స్వంతంగా వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ట్రాన్స్ఫోర్ట్ కోసం బుక్ చేసుకున్న ఫోన్ నెంబర్ కి ఓటిపి మెసేజ్ (సందేశం) వొస్తుందని, వాటిని నిర్ధారణ చేసుకున్న తదుపరి లోడింగ్ పాయింట్ వద్ద కు అనుమతించాలన్నారు.

## అచ్యుతపురత్రయంలో "పల్లె పండుగ" వారోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)అక్టోబర్ 16..నిజం చెపుతాం న్యూస్..

అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.పెదపూడి మండలం సంబంధించి 3.49 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు.అలాగే మండలంలోని అచ్యుతపురత్రయంలో 10,00,000/- రూపాయలతో సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## నేటినుండి జరగవలసిన నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా - మోడరన్ అధినేత డాక్టర్ జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 16..నిజం చెపుతాం న్యూస్.. నేటి (అక్టోబర్ 17)నుండి జరగవలసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం 1,3 వ సెమిస్టరు పరీక్షలు వాయిదా పడ్డాయని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున, అభ్యర్థుల అసౌకర్యానికి గురికాకుండా పరీక్షలు వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్ర పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ తెలియజేశారని పేర్కొన్నారు.2,4సెమిస్టరు పరీక్షలు మాత్రం యధావిధిగా జరుగుతాయి అన్నారు. వాయిదా పడ్డ పరీక్షలు నవంబర్ 17 నుంచి జరుగుతాయని పేర్కొన్నారు.అభ్యర్థుల ఈ విషయం గమనించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సహకార సంఘాలలో పట్టాలు లేని రైతులందరికీ రుణమాఫీ చేయాలి..

**- మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందించిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.**



బయ్యారం:అక్టోబర్. 16.(నిజం చెపుతాం)గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యువల్ పాహానీలతో రుణాలు పొందిన గిరిజన గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు.అలాగే ఈ ప్రాంతంలో ఉండబడే రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. దానిపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల ఇతర కారుణలతో రుణమాఫీ కానీ రైతుల డేటాను తమకు సమర్పించాలని కోరారు. రుణమాఫీ కి సంబంధించి మొదటి ప్రాధాన్యత సంఘాలకే ఇస్తామని దాంతో సంఘాల బలోపేతం అవ్వడానికి అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. బయ్యారం సంఘా పరిధిలో భూమి ఉండి పట్టాలు లేని రైతులు దాదాపు 700 నుండి 1000 మంది రైతులు రుణాలు పొందారు. వీరికి పట్టా పాస్ పుస్తకాలు లేవు కాబట్టి వీరందరి డేటాను సేకరించడానికి స్థానిక రైతులు సహకరించాలని సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కోరారు.అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సొసైటీ చైర్మన్లు,సీఈఓ లకు సంఘంలో మాన్యువల్ పహాణి లతో రుణాలు పొంది పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను తయారు చేసుకొని రెడీగా ఉండాలని కోరారు. అలాగే ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వినతి పత్రం అందించిన వారిలో డిసిసిబి డైరెక్టర్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,కొమ్మనపెల్లి సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు,రఘునాథపల్లి సొసైటీ చైర్మన్ రఘురామ్,వెంకటాపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత...



**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదు.**

**- కురవి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి కుమార్.**

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,16:కురవి మండలంలోని రాయిని పట్నం మీదుగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,కానిస్టేబుల్ హరిబాబు సహాయంతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ పట్టుకోని స్థానిక పోలీస్ స్టేషన్లు అప్పజెప్పడం జరిగింది.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టె వారు ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఆర్.ఐ స్పష్టం చేశారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన వ్యక్తిగా తెలిపారు.

## ఈనెల 20వ తేదీ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఈనెల 20వ తేదీ ములుగు జిల్లా కేంద్రంలో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న తెలిపారు. బుధవారం జంపన్న మీడియాతో మాట్లాడుతూ ట్రస్ట్ కు ఎటువంటి ఫండింగ్ లేకున్నా కూడా పేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లాలోని మహిళలకు వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత నెలలో దగ్గర 300 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 70 మందికి హైదరాబాదులో దగ్గరుండి శంకర కంటి హాస్పిటల్ లో కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఈనెల 20వ తేదీ ఆదివారం మళ్లీ పేద ప్రజల కోసం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. కావున మీ గ్రామాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లందరికీ సమాచారం అందించాలని జంపన్న కోరారు.

## ఏటూరునాగారం ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు

**ఏటూరునాగారం అక్టోబరు16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా ఈరోజు స్థానిక ప్రభుత్వ ఐటిఐ ఏటూరునాగారం నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6 రకాలైన కొత్త కోర్సులలో అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్ అడ్మిషన్ల కొరకు ఉపాధి మరియు శిక్షణ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు వరంగల్ సీతారాములు సమీక్ష నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వాజేడు ఐటిఐ ప్రిన్సిపాల్ శేఖర్ ఏటూరునాగారం ఐటిఐ ప్రిన్సిపాల్ కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి మరియు ఐటిఐ కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమీక్ష నందు సీతారాములు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆర్ డి డి మరియు ప్రిన్సిపల్ ఐటిడిఏ పిఓ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. స్థానిక తహసిల్దార్ జగదీష్ ని కూడా కలవడం జరిగింది. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ అడ్మిషన్ల కొరకు పిఓ కి వివరించడం జరిగినది. ఈ విషయమై పిఓ గారు 18 వ తారీఖున మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులు 18న గిరిజన భవన్ లో జరిగే అవగాహన సదస్సుకు తమ ఆధార్ కార్డు పదవ తరగతి పాసైన సర్టిఫికెట్లతో హాజరుకావాలని విద్యార్థులందరినీ కోరడం జరిగింది..**

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వీ నాయకులు డిమాండ్

**- బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్.**

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 16 (నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు ఫీజు బకాయిలను వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు.అప్పులు చేసి కాలేజీ ఫీజులు కడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం,తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వీ కల్వకుర్తి తరఫున దారమోని గణేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే పనిలో రేవంత్ సర్కారు ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దె విద్యా శాఖను పెట్టుకుని రాష్ట్రంలో ఐదు వేలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినప్పటికీ ఒక రూపాయి కూడా విద్య వ్యవస్థ కోసం, ఫీజు రియంబర్స్మెంట్ కోసం కేటాయించకపోవడం విడ్డూరమని గణేష్ అన్నారు.సమీకృత గురుకులాల పేరుతో, ఇంటిగ్రేటెడ్ విద్య అని చెప్పి గురుకుల వ్యవస్థని నిర్వీర్యం చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం చేస్తుందని.భారత రాష్ట్ర సమితి కేసీఆర్ ముఖ్య మంత్రిగా సమయంలో పాఠశాలల మౌలిక వసతుల కొరకు మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని చేపడితే వాటికి నిధుల కేటాయింపులో అలసత్వం వహిస్తూ, ప్రభుత్వ బడి వ్యవస్థని నీరుగార్చే ప్రయత్నం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్స్ తిరిగి ఇవ్వడానికి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ,విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల నుండి సర్టిఫికెట్లను తిరిగి తీసుకోవడం కోసం బయట అప్పులు చేసి మరి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం , రేవంత్ సర్కారు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని దారమోని గణేష్ ఎద్దేవా చేశారు.నిన్న రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం గేట్లకు తాళాలు వేసి మరీ నిరసన తెలిపిన ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం ఏంటని గణేష్ ఆరోపించారు,వెంటనే విద్యా వ్యవస్థ పైన రేవంత్ రెడ్డి సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవితవ్యాన్ని వారి యొక్క భవిష్యత్తుని కాపాడవలసిందిగా ప్రభుత్వానికి బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ నాయకులు ఐల శేఖర్ గౌడ్, పేర కృష్ణ,అల్లుడు కృష్ణ,వర్కల పరుషరాములు, రమేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్,గురుకుల,కే.జి.బి.వి విద్యాలయాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశాలు జారి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఖాళీల భర్తీ కొరకు ఐ.డి.ఒ.సి లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు,జిల్లాలో ఆయా కేటగిరీల వారీగా ఉన్న గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, కే.జి.బి.వి, బెస్ట్ అవెలబుల్ స్కూల్ వంటి విద్యాలయాల్లో 6వ తరగతి నుండి డిగ్రీ వరకు ఖాళీగా ఉన్న విద్యార్థుల సీట్లను స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ, బి.సి., మైనారిటీ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు, డి.సి. ఒ లు, ఆర్.సి. ఒ లు, ప్రిన్సిపాల్, వైద్య శాఖ అధికారులు, ఆర్.బి.ఎస్. కె అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేటగిరులకు సంబంధించిన పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు కేటాయించిన విద్యార్థుల మొత్తం సీట్లు, ప్రస్తుతం ఉన్న ఖాళీల పై నివేదిక తీసుకున్నారు. నాణ్యమైన విద్యను బోధించేందుకు ఏర్పాటు చేసిన ఎస్సి, ఎస్టీ,బి.సి, మైనారిటీ గురుకుల, రెసిడెన్షియల్, కే జి.బి. వీలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఇందుకోసం కలక్టరేట్ లో ఒక ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సీటు కావాల్సిన విద్యార్థులు నేరుగా హెల్ప్ డెస్క్ ను సంప్రదిస్తే సంబంధిత పాఠశాలకు పంపించి స్పాట్ అడ్మిషన్ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఖాళీ సీట్లు అన్ని భర్తీ అయ్యే వరకు హెల్ప్ డెస్క్ నిర్వహించి స్పాట్ అడ్మిషన్ లు కొనసాగించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సందేహాలు, సీట్ల ఖాళీల వివరాల కొరకు జి.సి.డి. ఒ శుభలక్ష్మి 94927 65736 లేదా ఏ.యం.ఒ. మహానంది 99660 70911 లను సంప్రదించాలని సూచించారు.విద్యార్థులకు రక్త హీనత రాకుండా చూసుకోవాలని,



ఆర్.బి.ఎస్.కె ద్వారా మార్చి నెలలో సేకరించిన విద్యార్థుల హిమోగ్లోబిన్ నివేదికను, సెప్టెంబర్ లో సేకరించిన హిమోగ్లోబిన్ నివేదికలను ఒక్కో విద్యార్థి వివరాలు తెలిసే విధంగా నివేదిక ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ ను ఆదేశించారు. వర్కర్లకు వైడల్ రక్త పరీక్షలు తరుచుగా చేస్తూ ఉండాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే పకడ్బందీగా నిర్వహించాలని,విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.17 సంవత్సరాలు దాటిన విద్యార్థుల ఓటరు నమోదుకు విద్యా సంస్థల్లో ఫారం (6) తీసుకొని పంపించాలని ఆదేశించారు.17 సంవత్సరాల వయస్సు దాటిన విద్యార్థి ఏ జిల్లా వాసి అయినప్పటికిని వారు చదువుచున్న విద్యాలయంలో ఫారం 6 తీసుకోవాలని సూచించారు.అనంతరం వైద్య శాఖ ఆధ్వర్యంలో అనీమియా నియంత్రణ గోడ పత్రికను ఆవిష్కరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య అధికారి డా.జయచంద్ర మోహన్, సంక్షేమ శాఖల అధికారులు, ఆయా కళాశాలల డి.సి. ఒ లు, ఆర్.సి. ఒ లు,ప్రిన్సిపాల్ లు,ఆర్.బి.ఎస్ కె వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా పని చేద్దాం

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం పండుగొల్ల సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.ప్రభుత్వ పథకాల అమలులో ఖిల్లా ఘనపురం మండలం షాపూర్ గ్రామం అందరికీ ఆదర్శవంతంగా ఉండేలా ప్రభుత్వ పథకాల అమలు చేపడదామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.షాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పండుగొల్ల సాయన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పండుగొల్ల సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం తో పాటు గ్రామం ప్రజలు ఎంతో ఐక్యతగా ఏర్పడి గ్రామంలో పండుగొల్ల సాయన్న లాంటి సాహస వీరుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.షాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మొట్టమొదటగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా



ప్రజలంతా ఐక్యంగా ఉండి వారిని గుర్తించాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు.అనంతరం గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే కి శాలువాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి,గృహజ్యోతి కొరకు లబ్ధిదారులు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలి

**- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (నిజం చెపుతాం)బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ప్రతి నెల200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొరకు గృహజ్యోతి పథకాలకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంకా మంజూరు కానివారు,లబ్ధి పొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలక్టర్ సూచించారు.మహాలక్ష్మి కొరకు గ్యాస్ పాస్ పుస్తకం, గృహజ్యోతీ కొరకు విద్యుత్ బిల్లు తీసుకువెళ్ళి ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. అన్ని మండల అభివృద్ధి కార్యాలయాల్లో,అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో,కలక్టరేట్ లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందని తెలియజేశారు . ఇందుకు సంబంధించిన మార్గనిర్దేశాలను కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు ఇచ్చారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మహాలక్ష్మి,గృహజ్యోతీ పథకం వర్తింపజేయాలని అధికారులను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, సివిల్ సప్లైఅధికారి కాశి విశ్వనాథ్,డి.యం.ఇర్ఫాన్, డి.టి లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఇల్లంతకుంట, అక్టోబర్ 16(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం తెనుగువాని పల్లే గ్రామానికి చెందిన బోయిని గణేష్ దుబాయ్ లో ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుంటుంబానికి ఇల్లంతకుంట మండల ముదిరాజ్ సంఘం తరపున అతని భార్య బోయిని లావణ్య గారికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని



బుధవారం రోజున మండల ముదిరాజ్ సంఘ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గోడుగు నర్సయ్య,మండల కమిటీ నాయకులు ఏంద్ర బుచ్చయ్య,తునికి అనంద్,బోయినీ బాలయ్య, మురళి,గోడుగు కనుకయ్య ,ఏంద్ర నరేష్,పోచయ్య, శంకర్,మల్లయ్య, శ్రీనివాస్, నాగరాజు,సంపత్ లు మొదలగు సభ్యులు పాల్గోన్నారు.

## చిన్ననాటి మిత్రుడు వంగూరు బాబు కుటుంబానికి అండగా నిలిచిన స్కూల్ మిత్రులు

**- టి,పి,యు,ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్16 (నిజం చెపుతాం)వనపర్తి,ఎంబీ హై స్కూల్ లో చదువుకున్న 1991,10 వ తరగతి బ్యాచ్ చిన్ననాటి మిత్రుడు బాబు ఇటి వలి అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చిన్ననాటి మిత్రులు కలిసి 31,500 రూపాయలను ఆర్థిక సహాయం వారి భార్య సరళ కు అందజేయడం జరిగినది.ఈ కార్యకమంలో మిత్రులు గంధం రాములు,హైదర్ ఆలీ,సత్యం, చంద్ర శేఖర్,చాంద్ పాషా,నరేందర్ శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్స్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

**- ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ%డ% పి.జి. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**




సిరిసిల్ల, అక్టోబర్ 16(నిజం చెపుతాం)రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల కమిటీ డిమాండ్ చేశారు.సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళెవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారన్నారు.ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని, కళాశాలల బంద్ కు పిలుపునిచ్చాయన్నారు . దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందని,రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ %డ% పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు సాత్విక్, రాహుల్ ,సాయి భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి



గార్ల, అక్టోబర్ 16, నిజం న్యూస్:- గార్ల మండలం మర్రిగూడెం గ్రామంలో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 18వ తేదీ నుండి 20 వరకు నిర్వహిస్తున్న నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ,డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలను జయప్రదం చేయాలని బంజార యువజన సేవా సంఘం కమిటీ విలేకరుల సమావేశంలో తెలిపారు. సమావేశంలో బంజారా యువజన సేవా సంఘం అధ్యక్షులు భూక్య రాంసింగ్ మాట్లాడుతూ.మండలంలోని మ:రిగూడెం గ్రామంలో 32, వార్షికోత్సవ క్రీడలకు సంబంధించిన వెంకటేశ్వర మిని స్టేడియంలో జరుగుతాయని అన్నారు. మహబూబాబాద్,ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కబడ్డీ పోటీలకు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని తెలిపారు. మొదటి బహుమతి 20000,రెండవ బహుమతి 15000,మూడవ బహుమతి 10000, నాల్గవ బహుమతి 5000,డ్యాన్స్ బేబి డ్యాన్స్ లకు ఎంట్రీ ఫీజు 200 రూ,లు కాగా, మొదటి బహుమతి 5000,రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 2000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఆసక్తి గల క్రీడా కారులు ఈ నెల 17 తేదీ లోగా టీం పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు మాళోత్ శాంతి కుమార్: 9492064002,భూక్య రమేష్:9010943242 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాదవత్ చిన్ననాయక్, కమిటీ సభ్యులు బోడ శ్రీకాంత్,బాధవత్.చంటి,గోపి తేజావత్.తరుణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాలనుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లా లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘం లోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అనగా అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించండి

# 19న ములుగు జిల్లాకి ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాక

ఏటూరునాగారం (ములుగు) అక్టోబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తేదీ.19.10.2024 న మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, 5 గురు కమిటీ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ ములుగు జిల్లాకు విచ్చేయుచున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తేదీ.19.10.2024 న శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ల్యాండ్స్ మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమావేశంనిర్వహించబడునని, ఇట్టి సమావేశమునకు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మరియు జిల్లా అధికారులు, జిల్లాలోని తహసిల్దార్లు, ఎంపీడీవో లు హాజరుకావలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళల హక్కులకై ఉద్యమిద్దాం





**- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల.**

తొర్రూరు అక్టోబర్ 16 (నిజం న్యూస్) దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని... మహిళల ను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయల నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అక్టోబర్ 21, 22, 23 వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈ మహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్కసారాలమ్మలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ





ఏటూరునాగారం(మేడారం)అక్టోబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లాలలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ఈ రోజు దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. తన ఛాంబర్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్డుల కొరకు ప్రణాళికా శాఖ రూపొందించిన “తెలంగాణ సామజిక ఆర్థిక ముఖ చిత్రం-2024” పుస్తకాన్ని ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఫార్మా స్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తెలిపారు. ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్డులు, ఉపాధ్యాయులు మరియు పరిశోదకులకు ఈ పుస్తకం చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ గారు తెలిపినారు. ఒక్కొక్క పుస్తకాన్ని రూ.150/-లకు ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయం, ములుగు నందు కార్యాలయ పని వేళలలో విక్రయించడం జరుగుతున్నది. కావున ఆసక్తిగల వారు కొనుగోలు చేయవలసినదిగా తెలిపారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక



అధికారి యం.ప్రకాష్, డి.పి ఆర్ ఓ, రఫిక్, డిప్యూటి ఎస్.ఓ. యూ.లక్ష్మి నారాయణ, డి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిలకలు వచ్చి దుంప అయిన వరిపంట రైతన్నల “వరి” గోస..!

- జె. జి. ఎల్ దొడ్డురకం నకిలీ వరి విత్తనాలు అంటగట్టిన సొసైటీ అధికారి.
- కోర్టుకు వెళ్ళండి అంటున్న సొసైటీ చైర్మన్.
- 125 రోజులకు రావల్సిన వరి పంట..,75 రోజులకే నాటేసినప్పుడు ఆ రెండు వరికర్రలే ఎన్నుకువచ్చాయి.
- 14 ఎకరాల్లో ఇదే తంతు.
- ఎకరానికి రూ. 30 వేలు పెట్టుబడి పెట్టామని ఆవేదన.
- ఎకరానికి ఒక్క పుట్టి వడ్లు కూడా దిగుబడు రానీ పరిస్థితి.
- మరణమే శరణ్యం అంటున్న 10 మంది గుండ్రాతిమడుగు(వి) రైతులు.
- రైతు సంఘాలు అండగా నిలువాలని కన్నీరు పెట్టుకున్న అన్నదాతలు.

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్ 16:అన్నదాతలే దేశానికి వెన్నెముక అంటూ బిరుదులు ఇస్తూ అభినందనలు చెప్తున్నా ప్రభుత్వాలు అన్నదాతలకే వెన్నుపోటు పొడుస్తున్నారు.నకిలీ విత్తనాలు, నకిలీ పంట పురుగుల మందులు,మరోపక్కా అధిక ధరలకు యూరియా విక్రయాలు, కోతుల బాధలు,పంట కొనుగోలులో మోసాలు ఇలా అనేక విధాలా రైతులు మోస పోతున్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై శాఖ పరంగా క్రిమినల్ కేసులు పెడ్తామన్నా ప్రభుత్వాలు, శాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. మరి ప్రభుత్వ సొసైటీ కేంద్రంలో నకిలీ విత్తనాలు అంటగట్టిన వారిపై చర్యలు ఉండవా అనే ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి. ప్రభుత్వమే అందిస్తున్న నకిలీ విత్తనాలు సొసైటీ కేంద్రం ద్వారా రైతులకు అమ్మిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని గుండ్రాతిమడుగు(వి) అందుకు నిదర్శనం. వానకాలంలో ఎన్నో ఆశలతో అప్పులు చేసి వరి సాగు చేసిన రైతులు అరిగోస పడుతున్నారు.








## జె.జి.ఎల్ దొడ్డురకం నకిలీ వరి విత్తనాలు అంటగట్టిన సొసైటీ అధికారి...

అప్పులు చేసి ఎన్నో ఆశలతో వరి సాగు చేయాలని, అందుకు మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని గుండ్రాతిమడుగు విలేజీ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సొసైటీ)లో ప్రభుత్వం అందించే జె. జి. ఎల్ దొడ్డురకం విత్తనాలు కొనుగోలు చేసి సేద్యం చేస్తే వరి పంట రాకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. అదే గ్రామానికి చెందిన రైతులు బుధవారం గ్రామ సొసైటీ కార్యాలయం ముందు వరి ఘంటలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., గుండ్రాతిమడుగు విలేజీ సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, అధికారి వెంకన్నలు రైతు అవగాహన నిర్వహించి జె.జి.ఎల్ దొడ్డురకం వరి విత్తనాలతో 125 రోజుల్లో ఎకరానికి ఐదు పుట్ల వడ్ల దిగుబడి వస్తుందని చెప్పడంతో వర్షాకాలంలో ఎన్నో ఆశలతో అప్పులు చేసి సహకార సంఘంలో ఒక్క బ్యాగుకు రూ. 987-50 పైసలకు కొనుగోలు చేశామన్నారు. సుమారు పది మంది రైతులు ఇలా 14 ఎకరాల వరకు సాగుచేసి నాటు వేశామన్నారు. అధికారులు చెప్పినట్లుగా 125 రోజులకు పంట చేతికోస్తుందని, అనుకుంటే 75 రోజులకే నాటు వేసినప్పుడు ఉన్న ఆ రెండు కర్రల వాటికే పొట్టపోసి వెన్నులు వచ్చాయి. వరి ఎదగడంలేదు ఎకరానికి రూ. 30 వేలు పెట్టుబడి పెట్టామన్నారు. అలాగే చుట్టూ వచ్చిన పిలకలు దుంపయినాయి. (ఆ పిలకలు ఎదగడంలేదు) ఇదేమిటని సహకార సంఘం చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డిని అడుగుతే నేనేమి చేయాలి. విత్తనాలు నేను తయారు చేశానా.., రైతులందరు కలిసి కోర్టుకు వెళ్ళండి అంటూ హుక్కుం జారీ చేశారని రైతులు చెప్పారు. సొసైటీ అధికారికి చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారికి తెలియజేస్తే వచ్చి నాకు సంబంధం లేదు. ఆ విషయం మల్యాల శాస్త్రవేత్తలకు తెలుసు అంటూ వెళ్ళారని, అలాగే జిల్లా అధికారులు వచ్చి చూసి విత్తనాల ఫాల్ట్ ఉందా..? లేదా..? పై ల్యాబ్ కు పంపిస్తామని పదిరోజులు గడుస్తున్నా ఏ అధికారిని అడిగినా సరైనా సమాధానం చెప్పడం లేదని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. రైతు సంఘాల నాయకులు సహకరించి న్యాయం జరిగే విధంగా అండగా నిలువాలని రైతులు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే పురుగుల మందుతో ఆత్మహత్యలు చేసుకుంటామని ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బాధిత రైతులు కుంభం మైసయ్య,అజ్మీరా దేవేందర్,బానోత్ దీప్లా నాయక్, అబ్బాగాని సూరయ్య, కేతం రామన్న,గాండ్ల లచ్చయ్య,ముత్యాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ లో ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

రామగుండం అక్టోబర్ 16 (నిజం చెబపుతాం)అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం:సీపీ రామగుండంపోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ.రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ (తేది: 21-10-2024 నుండి 31-10-2024) వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పి.ఎస్,(ఐజీ) తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు,పోలీసులు వినియోగించే ఆయుధాలు,సాంకేతిక వినియోగం,ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు,పోలీసులు చేసిన ప్రతిభ,త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.ఆన్లైన్ లో హెచ్టిటిటి పిఎస్:// ఫ్రమ్స్. జి ఎల్ ఈ/ఐ ఎన్ వి 6వై5ఎమ్ ఎస్ జె జె డబ్ల్యూ 8 డబ్ల్యూ1 యు జె 7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది.వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1:స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు, జడ్జెస్ యూజెస్ ఆఫ్ మొబైల్ (విచక్షణతో కూడిన మొబైల్ వాడకం),కేటగిరి-2:డిగ్రీ అండ్, ఎబౌ స్టూడెంట్స్ కు,మై రోల్ ఆన్ మై రోల్ ఆన్ మేకింగ్ తెలంగాణ డ్రగ్ ఫ్రీ స్టేట్ (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర) అనే అంశాల మీద విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది.ఆన్లైన్లో 24 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను కమిషనరేట్ లో బహుమతుల ప్రధానం చేసి,తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, కమీషనరేట్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు.పోలీసులకు వ్యాసరచన పోటీలు: కేటగిరి-1: కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు.. మై రోల్ ఇన్ ఇంప్రూవింగ్ పోలీస్ ఇమేజ్ ఇన్ సొసైటీ( సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర)కేటగిరి-2 :ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు సౌండ్ మైండ్ ఇన్ ఏ సౌండ్ బాడీ (దృఢమైన శరీరంలో దృఢమైన మనసు) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు.ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని,500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహణ మరియు పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు



అర్పించడం జరుగుతుంది.షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు : విద్యార్థిని, విద్యార్థులకు,యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు,కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు,ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ,ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని,ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను కమీషనరేట్ లో బహుమతి ప్రధానం చేస్తూ,రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు,వీడియోలు ఈనెల తేది:20-10-24 లోపు స్పెషల్ బ్రాంచ్ ( ఎస్ఐబి) కార్యాలయంలో అందించాలి. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు “పోలీస్ అమరవీరుల సంస్మరణ లో ఘనంగా నివాళులు అర్పిస్తూ..స్మృతి పరేడ్,పోలీస్ ఫ్లాగ్ డే,కార్యక్రమాలు నిర్వహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పీ.ఎస్,(ఐజీ) తెలియజేశారు.

# స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

## - టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు మోతె రాజిరెడ్డి




సిరిసిల్ల, అక్టోబర్ 16(నిజం చెపుతాం)ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ ల సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని టి.ఎన్.ఎస్.ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యారంగం విధ్వంసానికి గురైందని కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ ప్రభుత్వం ప్రయాణం చేస్తున్న పరిస్థితి కనబడుతుందని అన్నారు.ఎందుకంటే విద్యారంగానికి సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడమే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగి డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం వద్దనే ఉండడం మూలంగా ఉన్నత చదువులకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.స్కాలర్షిప్ రాకపోవడంతో రాష్ట్ర లో కొన్ని ఇంటర్,డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలు మూసివేసిన పరిస్థితితో పాటు కొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితికి పాలక ప్రభుత్వాలే కల్పించాయని అన్నారు.అంతేకాకుండా రియంబర్స్మెంట్ రాక కళాశాలలు నిర్వహించే పరిస్థితి లేదని అధ్వానంగా మారి నిర్వహణ కష్టతరమైపోయి కళాశాలలు మూసివేసే పరిస్థితికి నెట్టవేయబడ్డారని ఈ క్రమంలోనే ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ కళాశాలలో నిర్వహణకు కష్టమయిపోయిందని, భవనాల అద్దె బిల్లులు చెల్లించలేక పోతున్నామని మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదనతో వారు బంద్ కు పిలుపునిచ్చిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వానికి ప్రైవేటు విద్యాసంస్థలకు మధ్య ఏర్పడిన రియంబర్స్మెంట్ సమస్య కారణంగా విద్యార్థులు నలిగిపోకుండా ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో టి,ఎన్,ఎస్,ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేసి విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్నీ హెచ్చరించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్
## - పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నిజం చెపుతాం ):-రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న7500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ. విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు. విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మరబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పాపిరెడ్డి కాలనీలో నివసించే బీ ఆర్ ఎస్ కార్యకర్త తన తల్లిని కోల్పోయి దుఃఖంలో ఉన్నారు కొన్ని రోజుల నుండి ఎటువంటి పనికి పోకుండా ఇంట్లో బాధపడుతూ ఉన్నాడు. తన కార్యకర్త దుఃఖంలో ఉన్నాడని తెలుసుకొని వాళ్లకి అండగా మన బీ ఆర్ ఎస్ సీనియర్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముందుకొచ్చి తనకి తోచినంత ఆర్థిక సాయం అందజేశాడు. మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఒక అన్నలా అనుకోని మీకు ఎప్పుడు ఏ సాయం కావాలిఅన్న ఈ రవి యాదవ్ ఆఫీస్ తలుపులు తెరిచే ఉంటాయని నన్ను ఎప్పుడైనా కలవచ్చు నాకు తోచిన సాయం చేస్తానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి నందన్ ముదిరాజ్, బీ ఆర్ ఎస్ కార్యకర్తలు, పాపిరెడ్డి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, బాపునగర్ లలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముబారక్ వేడుకలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులు వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అనిరుధ్ యాదావ్ మాట్లాడుతూ..మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని, ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవం ను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గఫ్ఫర్, అజీమ్, సాయి, ముంతాజ్ బేగం, ముజషీర్, మొయిన్, మొయిస్, అజర్, రెహానా బేగం, షాదిక్, ముక్రమ్, ఆసిఫ్, అస్లాం, జుబేర్, ఖదీర్, అజర్, సల్మాన్, ఇజాజ్, సోహిల్, వసీమ్, ఇజాం, సమీర్, ముబీన్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుంటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత



వెల్గటూర్ అక్టోబర్ 16(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానిచెందిన పిట్టల నర్సవ్వ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలి కుటుంబం ఆర్థిక పరిస్థితుల సరిగ్గ లేనందున స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 50 కిలోల బియ్యంను ఇవ్వడం జరిగింది. అదేవిదంగా గతంలో కూడా చాలా కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, గ్రామ అధ్యక్షులు దుంపేట సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సప్ప తిరుపతి, కుమ్మరి రవి,గ్రామ యూత్ అధ్యక్షులు కూస వినోద్, ఇంజపురి రాజు, ముప్పిడి దేవదాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అల్లాదుర్గం అక్టోబర్ 16 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం.. ఎమ్మెన్నార్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది రోగులకు షుగర్ .బీపీ. కంటి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం. ఎమ్మెన్నార్ హాస్పిటల్ సౌజన్యంతో వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు ఉచిత సేవ లో భాగంగా %శ్రీ% ఆధునిక పరికరాలతో రోగులకు వైద్య పరీక్షలు చేసి వివిధ రుగ్మతలకు హాస్పిటల్లో ఉచితంగా వైద్యశాల సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రియా. సంధ్య, పిఆర్వో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పైరు పై దు"మ్ము"మ్మెత్తి పోశారు

## - కె. ఎస్. ఆర్ మైనింగ్ పై రైతు ఆగ్రహం
## - నిబంధనలను గాలికోదిలేసిన యాజమాన్యం
## - విచారణ జరిపాం నివేదిక సమర్పిస్తాం. ఆర్ఐ కాజా

పటాన్ చెరు అక్టోబర్ 16 (నిజం చెపుతాం)ప్రభుత్వం అక్రమ మైనింగ్, నిబంధనలు పాటించని క్రషర్లపై కఠినంగా వ్యవహరిస్తూ స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించని క్రషర్లపై కొరడా ఝులిపిస్తున్నా కొందరు మైనింగ్ వ్యాపారులు యధావిధిగా నిబంధనలను తుంగలో తొక్కి పబ్బం గడుపుతున్నారు. పటాన్చెరు మండలం లక్డారం గ్రామంలో ఏర్పాటు చేసిన కే.ఎస్.ఆర్ మైనింగ్ యాజమాన్యం రైతుల వద్ద భూములు లీజుకు తీసుకొని క్రషర్ ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారు. అయితే వారు లీజుకు తీసుకున్న ప్రాంతానికి కంచె ఏర్పాటు చేసుకున్నారు. ఇంతవరకు బాగున్నా కంచకు ఆనుకుని ఉన్న రైతు చినంగారి మధుసూదన్ రెడ్డి కి చెందిన వ్యవసాయ భూమికి ఆనుకొని ఆయన మరో రెండున్నర ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని మొత్తం ఐదు ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. కాగా పంట చేతికి వచ్చే సమయంలో కే.ఎస్.ఆర్ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా, కనీస నిబంధనలు పాటించకుండా క్రషర్ నడపడం వల్ల వచ్చే దుమ్ము,ధూళి తన పంట పై పేరుకుపోవడంతో తన భూమిలో సాగుచేసిన వరి పైరు ఎదుగుదల నిలిచిపోయి తనకు నష్టం వాటిల్లుతుందని, అక్కడ వాయు కాలుష్యం తో పంట పూర్తిగా నాశనం అయిపోయిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇకనైనా కనీస నిబంధనలు పాటిస్తూ డస్ట్ పై నీటిని చల్లుతూ దుమ్ము, దూళి లేవకుండా చూసుకోవాలని ఎంత వేడుకున్నా పెడచెవిన పెట్టి నా పంటను మొత్తం నాశనం చేశారని ఆ రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. దీంతో గత నెల 29 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో సదరు మైనింగ్ యాజమాన్యంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నాడు. ఇందులో భాగంగా పటాన్చెరు తాసిల్దార్ ఆదేశాల మేరకు విచారణకు వచ్చిన రెవెన్యూ అధికారి సైతం "అయ్యో పంట మొత్తం నాశనం అయ్యింది కదా" అంటూ పంట నాశనం అయినట్లు నిర్ధారించినట్లు ఆయన తెలిపాడు. దీంతోపాటు కే.ఎస్.ఆర్ మైనింగ్,క్రషర్ యాజమాన్యాన్ని నిబంధనలు పాటించాలని, పంట నష్ట పోవడానికి కారణమైతే తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆ అధికారి సూచించినా సదరు యాజమాన్యం పెడచెవిన పెట్టడం శోచనీయం.

### దుమ్ము నుండి నా పంటను కాపాడండి... రైతు మధుసూదన్ రెడ్డి....

వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న మా కుటుంబం సాగుచేసిన పంటకు నష్టం వాటిల్లితే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతు మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన పంటను కాపాడాలని మంగళవారం సంగారెడ్డి లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అధికారికి కె.ఎస్.ఆర్ మైనింగ్,క్రషర్ యాజమాన్యం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్డారం గ్రామంలో కె.ఎస్.ఆర్ మైన్స్ కనీస నిబంధనలను పాటించడం లేదని ఆయన ఆరోపించారు. మా పంట నాశనం అవుతుందని నెత్తినోరు బాదుకున్నా కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తున్న కె.ఎస్.ఆర్ మైనింగ్ యాజమాన్యం తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. ఈ ప్రాంతంలో రెండు గంటలు ఉంటే కె.ఎస్.ఆర్ మైనింగ్ సంస్థ తీరు బహిర్గతమౌతుందని అన్నారు. తన



పంటను కాపాడుకునే విషయంలో అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

### విచారణ జరిపాం నివేదిక సమర్పిస్తా .. రైతుకు నష్టం జరిగింది నిజమే. .. పటాన్చెరు రెవిన్యూ అధికారి ఖాజా...

ప్రజావాణిలో ఫిర్యాదు ఆధారంగా పటాన్చెరు తాసిల్దార్ ఆదేశాల మేరకు మండల పరిధి లోని లక్డారం గ్రామానికి చెందిన చిన్నంగారి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ పొలాన్ని పరిశీలించి పంట నష్టం జరిగిన విషయం నిర్ధారించడమైనది. తాను సాగుచేసిన వరి పైరు దుమ్ము, ధూళి పంటపై చేరడంతో పంట నష్టం జరిగిన విషయం వాస్తవమే. ఈ విషయాన్ని తహసిల్దార్ కు నివేదిక సమర్పించడం జరిగింది. ప్రజావాణి నిబంధనలు ప్రకారం సంబంధిత అధికారులకు పంచనామా నివేదికలను అందజేస్తాం.

# కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అల్లాదుర్గం అక్టోబర్ 16 (నిజం చెపుతాం) అల్లాదుర్గం.. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శంకరులు కోరారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా. మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని. దళారీలను నమ్మి మోసపోరాదని సూచించారు. నాణ్యత గల వారి ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలు చెల్లించడం జరుగుతుందని రైతులు అవకాశాన్ని ఉపయోగించుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏ ఈ ఓ నవీన్, పిటిసి సిద్దేశ్వర్, సిఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం మండలంలో 19 మంది ఉపాధ్యాయుల విధుల్లో చేరిక



అల్లాదుర్గం అక్టోబర్ 16 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం. నూతన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన 19 మంది ఉపాధ్యాయులు మండలంలో వివిధ గ్రామాల్లో కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు ఎంఈఓ ధనుంజయ్ తెలిపారు.. ఎస్ జి టి, 19, ఎల్ పి 2 టీచర్లు రాగా మండలం నుండి ఏడు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

# బుగ్గారం మండలం లోని గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫౌండ్

నిజం చెపుతం అక్టోబర్ 16 (బుగ్గారం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గంగపూర్, గోపులపూర్ గ్రామాలకు లిప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో వచ్చిన సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కులను బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వారి వెంట బీరుపూరి తిరుపతి చిట్ల విజయ్ గైన శ్రీనివాస్ రెంటం శ్రీధర్ గురపు తిరుపతి కమ్మరి గంగన్న మామిడాల శ్రీనివాస్ గోలి తిరుపతి కట్ట శ్రీనివాస్ గంగాధరి మల్లేష్ రెంటం తిరుపతి గోలి శెంకరయ్య కామట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం నియోజకవర్గం రోడ్లకు రూ. 17 కోట్లు మంజూరు

## - ఫలించిన కేఎల్ఆర్ కృషి.
## - తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు.
## - మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.

మహేశ్వరం, అక్టోబర్ 16 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మా రెడ్డి కృషి ఫలించింది. మహేశ్వరం నియోజకవర్గానికి గ్రామీణ రోడ్లకు (కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్ సి ఆర్ ఆర్) రూ. 17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కేఎల్ఆర్ హర్షం వ్యక్తం చేశారు.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో బీటీ, రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల మరమ్మతులకు ఈ నిధులు వినియోగిస్తామని ఆయన తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి గతంలో వినతిపత్రాలను ఆయన అందజేశారు. ఫోర్త్ సిటీ, ఫార్మా, మెట్రో కారిడార్, హెల్త్ , ఎడ్యుకేషన్ హాబ్ లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు





తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం హర్షనీయమని ఆయన తెలిపారు.ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకూ పెద్ద పీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతం త్వరలోనే మహానగరం గా మారనుందని ఆయన తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు రవితేజ (చిన్న) జన్మదిన వేడుకలు



- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు కాంగ్రెస్ నేతలునిజం చెపుతాం షాద్ నగర్ కాంగ్రెస్ యువ నాయకులు రవితేజ (చిన్న) జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా రవితేజ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పార్టీ కార్యాలయంలో కలుసుకుని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రవితేజను శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, జీవితాంతం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. చిన్న పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు చెంది తిరుపతిరెడ్డి, అగునూరు బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, జమ్రుద్ ఖాన్ మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి క్షయ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి

**- జిల్లా కో-ఆర్డినేటర్ రామిరెడ్డి.**



మహేశ్వరం, అక్టోబర్ 16 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా దిశ హెల్త్ డిపార్ట్మెంట్ సహకారం తో మహేశ్వరము మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింకు వద్దకు ప్రాజెక్టు ద్వారా ఈరోజు మహేశ్వరము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి పైన ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు లింకు వర్కర్స్ కి రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ రామిరెడ్డి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ అనేది తెలియని వ్యక్తులతో సెక్సువల్ సంబంధాల వల్ల ఎక్కువ వస్తుందని మరియు సిరింజులు మరియు నీడిల్స్ ఒకరికి వాడినివి ఇంకొకరు వాడితే వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు పెళ్లికి ముందు ఎలాంటి అలైంగిక సంబంధాలు పెట్టుకోవద్దని దానివల్ల చాలా మీ జీవితము నష్టపోతుందని చెప్పారు. ప్రతి గవర్నమెంట్ హాస్పటల్లో హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా చేస్తారని కాబట్టి ప్రతి ఒక్కళ్ళు తెలుసుకొని టెస్ట్ చేయించుకోవాలని ఆయన చెప్పారు .క్షయ వ్యాధి అంటువ్యాధి అని కంటిన్యూ పది నిమిషాలు పైన రోజు సాయంకాలం పూట దక్కిన గాని మరియు జరము వచ్చినా గాని వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్ష చేయించుకోవచ్చని ఒకవేళ క్షయ వ్యాధి వచ్చినా గాని పూర్తిగా మందులు ఉన్నాయని ఆరు నెలలు మందులు ఉచితంగా ఇస్తారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వము ప్రతి విద్యార్థినీ విద్యార్థులకి హెచ్ఐవి ఎయిడ్స్ పైన సుఖ వ్యాధులు క్షయ వ్యాధి పైన అవగాహన పూర్తిగా ఉండాలని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఈ నెలలో పెట్టటం జరిగిందని రామిరెడ్డి చెప్పారు .ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు 120 మంది, ప్రిన్సిపల్ జంగయ్య ఫీల్డ్ లింక్ వర్కర్ సబితా పాల్గొన్నారు.

# శ్రీ విశిష్ట మల్టీ సూపర్ స్పెషాలిటీని ప్రారంభించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



మహేశ్వరం ,అక్టోబర్ 16 నిజం న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడువేడుకల్లో ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించి శ్రీ విశిష్ట మల్టీ స్పెషాలిటీకి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. హాస్పటల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, డాక్టర్ రామదాసు నాయక్ , మాజీ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, శ్రీధర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, లవ కుమార్, బాలరాజ్, శ్రీ విశిష్ట మల్టీస్పెషల్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంట మహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్



మహేశ్వరం, అక్టోబర్ 16 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ సురామాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వరిగల హేమలత రాజు గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుక్కుగూడ కు చెందిన బరిగల హేమలత రాజు గౌడ్ నూతనంగా చైర్ పర్సన్ గా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించిన తుక్కుగూడ గ్రామ గౌడ సంఘం నేతలు. బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కరించే , విధంగా అన్ని విధాలుగా ముందుంటానని హేమలత రాజు గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ గ్రామానికి చెందిన నేతలు పాల్గొన్నారు.

# బీసీ నాయకుడు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం హేయమైన చర్య

**- కాంగ్రెస్ ప్రభుత్వం తాటాకు చప్పులకు భయపడేది లేదు**
**- ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి పై శా చిక ఆనందం పొందుతుంది**
**- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే టిఆర్ఎస్ కి గెలుపు సాధ్యం**
**- ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఖమ్మం జిల్లా**



నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 16 తిరుమలాయపాలెం,,తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో బుధవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఇంట్లో జరిగిన టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు ..ఈ సందర్భంగా తాత మధుసూద న్ మాట్లాడుతూ మా కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి జైల పాలు చేసి మమ్ముల ను అప్రతిష్ట పాలు చేస్తున్న అధికార నాయకులకు మా కార్యకర్తలను మా నాయకులను అణిచివేయాలని చూస్తే ఎవరు భయపడేది లేదని ఎవరు భయపడవద్దని ఉద్యమాలకు పురిటి గడ్డ తిరుమలాయపాలెం మండలమని ఇలాంటి తాటాకు చప్పులకు భయపెడితే లేదని పోలీసులు కేసులు కొత్త కాదు జైలు గోడలు కొత్త కాదు మమ్మల్ని అనగా తొక్కాలని చూస్తే అంతకంతకు వాళ్లే దిగజారి పోతారని క్యాడర్ని అప్రతిష్టపాలు చేయాలని అధికారపక్ష వారు చూస్తున్నారని కార్యకర్తలు ఎవరు కూడా మనోధైర్యం చెడకూడదని ఎవరు నిరాశకు లోను కాకూడదని కమ్యూనిస్టు భావాలు కలిగిన వీరన్న మా ఉద్యమ లో చేరి అతని ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు అక్రమ కేసులు పెట్టి వేధించడం సరైనది కాదని భాష బోయిన వీరన్న ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తు మా కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటున్నామని మా కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని కార్యకర్తలను అనగా తొక్కాలని ప్రయత్నాన్ని మానుకోవాలని మేము 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పలు అభివృద్ధి పథకాలు సంక్షేమ ఫలాలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందించినామని మీకు ఇప్పుడు ఒక అవకాశం వచ్చిందని దానిని వినియోగించుకుని ప్రజలకు మంచి సేవ చేస్తారని ప్రజలు కట్టారని మీరు ప్రజా దుర్వినియోగం చేస్తున్నారని మా కార్యకర్తలపై క్రమ కేసులు బనాయిస్తూ కార్యకర్తలు నిరాశపర్చ ప్రయత్నం చేస్తున్నారని ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని ప్రజాసేవకే అంకితం అవ్వాలని లేదంటే ప్రజలు మీకు ఏ విధమైన తీర్పులిచ్చే ప్రభుత్వానికి మీకు పట్టం కట్టారు అదేవిధంగా మిమ్మల్ని పెట్టే రోజు దగ్గరలో వస్తుందని ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడడానికి మీమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ఈ 10 నెలల్లో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో మీరే చెప్పాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీకు ఏ రకమైన బుద్ధి చెప్పాలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తిరుమల రావు గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమణ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాషా బోయిన వీరన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మాజీ సర్పంచులు కొండ బాల వెంకటేశ్వర్లు పరికపల్లి చంద్రశేఖర్ బోడ మంచ నాయక్ భాష బోయిన శైలజ తమ్మిర వెంకటరెడ్డి దివ్వెల శ్రీనివాస్ పోట్ల జగదీష్ అన్నపర్తి ఉప్పయ్య లపంగి రాములు పోట్ల రామచంద్రయ్య మట్ట వెంకటయ్య అన్నెపర్తి దర్గయ్య గాదరి బాబు నవీన్ యాకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ సఖీజాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో రేపు దేశవ్యాప్త నిరసనలు

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




భద్రాచలం అక్టోబర్ 16 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఒక మహిళ ఉద్యోగం చేసి అర్ధరాత్రి బయటకు వచ్చి ఇంటికి వెళ్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఎక్కించుకొని అత్యాచారం చేసినారు.ఆటో నెంబర్ ప్లేట్ లేని కారణంగా వారి ఆచూకీ దొరకలేదు. వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ ప్రశ్నించారు మహిళలకు రక్షణ లేదని మరొకసారి రుజువైనదని ఈ సంఘటన తేట తెల్లం చేస్తుంది. భారతదేశంలో కఠినమైన చట్టాలు లేకపోవడం వల్ల అమాయకులైన ఎందరో మహిళలు తమ జీవితాలను సర్వనాశనం చేసుకోవాల్సి వస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారుఎన్నో కొత్త ఆశలతో ఉన్నత చదువులు చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు చేస్తూ రాత్రిపూట రక్షణ కరువై మహిళలు ఎన్నో అవస్థలు పడుతున్నారని, కొంతమంది మహిళలను మానసికంగా హింసించి, మానభంగం చేసి, ముక్కలుగా మూటగట్టిన సంఘటనలు చూస్తున్నప్పుడు వారిని ఉరితీయాలని అనిపిస్తుందని అటువంటి చట్టాలు లేకపోవడం మన భారతదేశ దౌర్భాగ్యం అని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు రేపు సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడతామని నరాల సత్యనారాయణ తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు కొమరం సత్యవతి, సోదేరత్తమ్మ, రమణ, చిన్నక్క, రమాదేవి, పద్మావతి, కళావతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవ వేడుకలు

**- డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ప్రభుత్వ వైద్యులు, భద్రాచలం**




భద్రాచలం అక్టోబర్ 16 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవంసందర్భంగాభద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులోభద్రాచలంలోఉన్నటువంటి అనస్థీషియా డాక్టర్లందరూ ఈ దినోత్సవాన్ని ఘనంగాజరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కోటిరెడ్డి చరవాణి లో మాట్లాడుతూ భద్రాచలం లోని అనస్థీషియా డాక్టర్లు మరియు భద్రాచలం లోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలనిఆకాంక్షించారు.డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్ల యొక్క ప్రముఖ్యత మరియు వారి విలువైన సేవలు గురించి కొనియాడారు.డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ అనస్థీషియా రంగంలోని వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోని వారి యొక్క వెలకట్టలేని పాత్ర గురించి గుర్తు చేశారు.డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్ల అక్షరమాల లో ఏమొదటి వరస లో ఎలా ఉంటుందో, ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారు అని తెలిపారు.డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని డాక్టర్స్ అందరి యొక్క ఆయువుప్రామాణాలతో పోలిస్తే అనస్థీషియా వైద్యులు తొందరగా మృత్యువాత పడుతున్నా కానీ, మానవాళి క్షేమం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పాటు పడుతున్న అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రేజరర్ డాక్టర్ సురేష్ కుమార్ భద్రాచలం లోని అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు అబ్దుల్ లతీఫ్,నిఖిత, రమేష్ చంద్ర, లోకేష్,మల్లేష్,శివరామకృష్ణప్రసాద్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రేజరర్ డాక్టర్ సురేష్ కుమార్ పాల్గున్నారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# ఈ సంవత్సరం తాళి పేరు సెకండ్ జోన్ కి నీళ్లు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ**



భద్రాచలం అక్టోబర్ 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పెద్ద నల్లబెల్లి శాఖ మహాసభ ఘనంగా జరిగింది. కామ్రేడ్ మట్టా ముద్ద రాజు జెండా ఆవిష్కరణ చేసి సభకు అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ఈసారి తాలిపేరు నీళ్లు సెకండ్ జోన్ కి ఇవ్వాలని అధికారులను కోరారు. 2022-2023 సంవత్సరానికి ఫస్ట్ జోన్ కినీళ్లుఇచ్చారని,2023-2024 సంవత్సరానికి మరమ్మత్తులు చేపించే నిమిత్తం సెకండ్ జోనికి నీరు ఇవ్వకుండా ఆపి రిపేర్లు చేపించి మరుసటి సంవత్సరం సెకండ్ జోనికి నీరు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. మరమ్మత్తుల పనులు ఏవైనా ఉంటే అవి మార్చి 15 తర్వాత పెట్టుకోవాలని రైతాంగం ఇబ్బంది పడే విధంగా తాళి పేరు అధికారులు నిర్ణయం తీసుకోకూడదని ఆయన కోరారు. మళ్లీ మరమ్మత్తులని నీరు ఆపితే రైతాంగం నష్టపోయే పరిస్థితి వస్తుందని, వీరు పెద్ద ఎత్తున కదిలి తాళి పేరు ఆఫీస్ ముట్టడి చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పంట కాలంలో మరమ్మతులు చేయకుండా పంటలు ముగిశాక మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు. మూడో జోన్ కి నీరు రాదు కాబట్టి ఇప్పుడు రిపేర్ పనులన్నీ మూడో జోన్ లో చేయాలని, మార్చి 15 తర్వాత మొదటి,రెండో జోన్స్ లో పనులు మొదలు పెట్టాలని ఆయన సూచించారు. ఇది రైతు ప్రభుత్వం అని ప్రభుత్వం చెబుతున్న దృష్ట్యా అధికారులు సానుకూలంగా స్పందించి రైతాంగానికి నష్టం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు కే గోవర్ధన్, యాకూబ్ రెడ్డి, కొన్నే రాములు, నరసింహారావు, రామ్మూర్తి, విజయలక్ష్మి, సుజాతతదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా తాటి,ఈత వనాలు తొలగిస్తే కఠిన చర్యలు

**- ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్..**




మాడ్గుల అక్టోబర్ 16( నిజం చెపుతాం): ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల ఆమనగల్,తలకొండపల్లి, కడ్తాల్ మండలాలలోని గ్రామాలలో తాటి, ఈత,ఖర్జూరచెట్లను నరికిన, గెలలను తొలగించినా చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేయబడతాయని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు వ్యవసాయదారులకు %ఌ% రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ విషయంపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.ఎంతటి వారైనా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.అదేవిధంగా గీత కార్మికులు ఎవరైనా తాటి ఈత కల్లులో మత్తు పదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించే గీత కార్మికులపై కేసులు నమోదు చేయబడతాయని ఆయన పేర్కొన్నారు.

# వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్ధంగా నిర్మించిన కళ వేదికను ప్రారంభించిన బికేఆర్



మాడ్గుల అక్టోబర్ 16 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కోల్కుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు అయిన పూజారి మూరుకుంట్ల వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు సీతారాములు శర్మ,రవి శర్మ వారి ఆర్థిక సహాయంతో 1,20,000 రూపాయల తో నిర్మించిన కళ వేదికను ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తాజా మాజీ ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి కీర్తిశేషులు అయిన మూరుకుంట్ల వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి కళావేదికను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బికేఆర్ మాట్లాడుతు కీర్తిశేషులు అయిన వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు గ్రామంలోని బడి గుడికి చేసిన సేవలను కొనియాడారు.సుబ్బయ్య శర్మ జ్ఞాపకార్థంగా అదే గ్రామానికి చెందిన విశ్రాంత తెలుగు ప్రొఫెసర్ మసన చేన్నయ్య రచించిన మానవతా మూర్తి పుస్తకాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బట్టు అనురాధ,కిషన్ రెడ్డిలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నప్ప,గుర్రం భద్రయ్య ( విశ్రాంత ఉపాధ్యాయుడు), నర్సిరెడ్డి, ప్రతాపరెడ్డి,సుబ్బయ్య కుటుంబ సభ్యులు,బంధువులు, అభిమానులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలో సత్తా చాటిన నాగార్జున స్కూల్ విద్యార్థిని

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 ( నిజం చెపుతాం ) : - ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యూరో ఇండియన్ స్టాండర్ట్స్ వారు నిర్వహించిన క్విజ్ పోటిల్లో శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం లోని నాగార్జున హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న మరోజు తెహితి సత్తా చాటి రెండో స్థానంలో నిలిచింది. ముఖ్యంగా ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో పరిమాణం కంటే నాణ్యత గొప్పదని చాటి చెప్పి న్యాయ నిర్ణయితలు అడిగిన ప్రశ్నలకు ముందుగా సమాధానం చెప్పి అందరిని ఆశ్చర్యం పరిచింది. రెండవ స్థానం సంపాదించి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకుంది. మంచి ప్రతిభ కనబరిచి స్కూల్ కు గుర్తింపు తెచ్చిన తెహితి ని స్కూల్ కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ సుందరి లు విద్యార్థి ని అభినందించారు. స్కూల్ సిబ్బంది ఎంకరేజ్ మెంట్ తోనే తాను విజయం సాధించగలిగానని తెహితి తెలిపింది.

# ఎమ్మెల్యే ని కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు




భద్రాచలం అక్టోబర్ 16( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు నిభద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చల్ల గుళ్ళ నాగేశ్వరరావు.కేవస్ ఎల్వి ప్రసాద్ . డి కృష్ణమూర్తి ,సుబ్బయ్య చౌదరి, రాజబాబు ,శివప్రసాద్,ఐలయ్య, రాజు తదితరులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పెన్షనర్స్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి మీకు తప్పనిసరిగా స్థలాన్ని కేటాయిస్తానని భవన నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, కొండిశెట్టి కృష్ణమూర్తి, వెంకటరెడ్డి, ఎండి నవాబ్, రత్నం రమాకాంత్. తిరుపతిరావు. రమేష్ గౌడ్ బొంబోతుల రాజీవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం



బోనకల్ : అక్టోబర్ 16. నిజం చెపుతాం: మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.